ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

కరీంనగర్

రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి

శుక్రవారం 30 అక్టోబర్ 2026

ఇందిరమ్మ ఇండ్లు త్వరితగతిన పూర్తి చేయించాలి

ఆర్థిక సహాయం సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలి

- ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్..

7 లో

ఎస్ఐఆర్‌పై కాంగ్రెస్‌ది దుష్ప్రచారం

- ఓటరు జాబితా సవరణ సాకుతో కాంగ్రెస్ రాజకీయం చేయడం దుర్మార్గం
- ఈవీఎంలు, బ్యాలెట్ ఓటములను తట్టుకోలేకే కృత్రిమ ఆందోళనలు
- గతంలో పదిసార్లు కాంగ్రెస్ హయాంలోనే ఎస్ఐఆర్ ప్రక్రియ
- అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడమే బీజేపీ లక్ష్యం

9లో

నీటి బొట్టును ఒడిసిపడితేనే..
భవిష్యత్తుకు భరోసా!

- ఎల్‌నినో ప్రభావంతో పొంచి ఉన్న జలగండం..
- నీటి వృథాను అరికట్టాల్సిన బాధ్యత అందరిదీ
- నీటి పొదుపుపై ఇప్పటి నుంచే దృష్టి సారించాలి..
- తాగునీటి వినియోగంలో నియంత్రణ పాటించాలి

వివరాలు 2లో..

గోదావరి పుష్కరాలతో మంత్రపురికి పూర్వ వైభవం

14లో

- మంథని ఆధ్యాత్మిక, పర్యాటక అభివృద్ధికి బాటలు
- పుష్కర ఘాట్‌కు రూ.23 కోట్లు.. గౌతమేశ్వర ఆలయానికి రూ.10 కోట్లు

రాజకీయాలకు అతీతంగా మున్నూరు కాపుల ఐక్యతే లక్ష్యం

- జనాభా లెక్కల కోసం ప్రతి ఒక్కరూ సభ్యత్వం నమోదు చేసుకోవాలి
- మున్నూరు కాపు సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కొండ దేవయ్య

8లో

బీజేపీ ఆధ్వర్యంలో చలో కరీంనగర్ సన్నాక సమావేశం

వేములవాడ,అక్టోబర్ 29, ప్రజాజ్యోతి:
వేములవాడ పట్టణం లోని స్థానిక పద్మశాలి సంఘ భవనంలో ఏర్పాటుచేసిన బిజెపి పట్టణ సమావేశంలో అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ నవంబర్ 5వ తేదీ గురువారం కరీంనగర్లో బండి సంజయ్ ఆధ్వర్యంలో జరిగే మహాపాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ దేశాన్ని విచ్చిన్నం చేసే విధంగా విద్రోహశక్తులు చేస్తున్న ఆగడాలను తిప్పికొట్టేందుకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న పాదయాత్రలో భాగంగా 5వ తారీఖున కరీంనగర్లో జరిగే కార్యక్రమానికి యువకులు పెద్ద ఎత్తున నరేంద్ర మోడీకి మద్దతుగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నూతనంగా జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన చిట్యాల రాజు ను పట్టణ బిజెపి ఉపాధ్యక్షులుగా ఎన్నికైన నేరెళ్ల సాయికుమార్ ను పట్టణ ఎండోమెంట్ కమిటీ కన్వీనర్గా ఎన్నికైన రేణు కింద అశోక్ కో కన్వీనర్ బిల్లా.కృష్ణను చాలువతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి సంటి మహేష్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కోల కృష్ణస్వామి నాయకులు రేగుల మల్లికార్జున్ కౌన్సిలర్ కొశీడ్లీపు ముత్యం నాయకులు రేగుల శ్రీకాంత్ వాసశీ మల్లేశం యాదవ్ రేగుల రాజకుమార్ వివేక్ రెడ్డి ఎడ్ల కమలాకర్ కటకం శ్రీనివాస్ చిక్కుడు మల్లేశం చేపూరి రాకేష్ తదితరులు పాల్గొన్నారు

ఆర్నకొండ రైతువేదికలో ఖేత్ బచావో అభియాన్

చొప్పదండి, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి):
చొప్పదండి మండలం అర్నకొండ రైతు వేదికలో గురువారం ఖేత్ బచావో అభియాన్--2026 కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వ్యవసాయ అధికారి చత్రూ నాయక్ మాట్లాడుతూ భూసార పరిరక్షణ, భూసార పరీక్షలు, సమతుల్య ఎరువుల వినియోగం పై రైతులకు వివరించారు.పంట అవశేషాలను కాల్చకుండా పొలంలోనే కలియ దున్నాలన్నారు. ప్రకృతి వ్యవసాయం, పంటల మార్పిడి, ప్రత్యామ్నాయ పంటల సాగు, నీటి పొదుపుపై అవగాహన కల్పించారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను అవలంబించాల్సిన ఆవశ్యకతను వివరించారు.రైతులు నేల ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, సాగు ఖర్చులను తగ్గించుకొని, నీరు, ఇతర సహజ వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. సుస్థిర వ్యవసాయ పద్ధతులను అనుసరించడం ద్వారా పంటల ఉత్పాదకతను పెంపొందించుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏడీఏ ప్రియదర్శిని, జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి అంజిత్ కుమార్, అర్నకొండ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి యోగేష్, రైతులు పాల్గొన్నారు

సర్కారు బడి సకలసదుపాయాలకు నిలయం

- **విద్యార్థులకు ఉచిత షూలు పంపిణీ చేసిన కౌన్సిలర్**
- **కార్పొరేట్ దీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి: ధూమ్ మధు**

వేములవాడ, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి):
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తోందని, సర్కారు బడులు నేడు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మారామని వేములవాడ కౌన్సిలర్ ధూమ్ మధు అన్నారు. వేములవాడ పట్టణంలోని న్యూ అర్బన్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందించిన ఉచిత షూలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడి అంటేనే భవిష్యత్తుకు బాటలు వేసే గుడి అని, ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన ఆంగ్ల మాధ్యమ విద్యతో పాటు డిజిటల్ విద్య అందుబాటులో ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, ఏకరూప దుస్తులు, టై, బెల్ట్, బూట్లతో పాటు పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం, రాగిజావను ఉచితంగా అందిస్తోందని పేర్కొన్నారు. ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా పెద్ద ఆటస్థలాలు, కంప్యూటర్ ల్యాబ్‌లు ఉన్నాయని చెప్పారు. ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ ఫలాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు చొప్పరి భాస్కర్, నాగవెల్లి శేఖర్, ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, కంకెల్కార్ మోహన్, అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, పులి శారద, విద్యార్థులు పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనోత్పత్తితో రైతులకు అధిక ఆదాయం

- **శాస్త్రీయ పద్ధతులతోనే మెరుగైన దిగుబడులు**
- **అవగాహన సదస్సులో డాక్టర్ ఓదెల సంపత్**

సుల్తానాబాద్, అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి) :
నాణ్యమైన విత్తనోత్పత్తితో రైతులు ఆర్థికంగా బలోపేతం కావాలని తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం పెద్దపల్లి శాస్త్రవేత్త, కోఆర్డినేటర్ డాక్టర్ ఓదెల సంపత్ సూచించారు. నాబార్డ్, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనోత్పత్తిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాణ్యమైన విత్తనమే అధిక దిగుబడికి పునాది అని పేర్కొన్నారు. రైతులు శాస్త్రీయ పద్ధతులను పాటిస్తూ విత్తనోత్పత్తి చేపడితే మెరుగైన దిగుబడులతోపాటు మంచి ఆదాయం పొందే అవకాశం ఉంటుందన్నారు. వ్యవసాయ సహకార సంఘాల ద్వారా విత్తనోత్పత్తిని ప్రోత్సహించడం వల్ల రైతులకు ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ కార్యదర్శి బూరుగు సంతోష్‌కుమార్ డైరెక్టర్ బండ గోపాల్, సిబ్బంది శ్యామ్, రాజులతోపాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పోలీసుల అవగాహన

రామగిరి, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి) : విద్యార్థి దశలోనే మంచి అలవాట్లు అలవరచుకుని, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల ముప్పు నుంచి అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు రామగిరి పోలీసులు సూచించారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా కల్వచర్లలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ పదో తరగతి విద్యార్థులకు పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పోలీసుల విధులు, ఫిర్యాదుల స్వీకరణ, ఎఫ్ఐఆర్ నమోదు, కేసుల దర్యాప్తు ప్రక్రియలను వివరించారు. ప్రస్తుత యువతలో పెరుగుతున్న మొబైల్ ఫోన్ వ్యసనం, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలను తెలియజేస్తూ.. చెడు వ్యసనాలకు ఆకర్షితులు కాకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఆన్‌లైన్ మోసాల బారిన పడితే ఆలస్యం చేయకుండా 1930 హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని, అత్యవసర పరిస్థితుల్లో 112కు ఫోన్ చేయాలని అవగాహన కల్పించారు. నేరాలకు పాల్పడటం వల్ల భవిష్యత్తులో ఎదురయ్యే ఇబ్బందులను వివరించి, క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని అలవరచుకోవాలని సూచించారు. విద్యార్థులకు పోలీసు వ్యవస్థపై ప్రత్యక్ష అవగాహన కల్పించినందుకు పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతిరెడ్డి, హెచ్ఎం బర్ల శ్రీనివాస్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్ఐ స్వామి, పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏక్తా దివస్ కార్యక్రమానికి గుజరాత్‌కు వెళ్లిన సర్పంచ్ రమాదేవి సంపత్

ఎలిగేడు అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి): మండలం లోని ర్యాకల్ దేవ్ పల్లి గ్రామ సర్పంచ్ మద్దెల రమాదేవి సంపత్ ఏక్తా దివస్ కార్యక్రమంలో పాల్గొనేందుకు గుజరాత్‌కు వెళ్లారు. జాతీయ ఐక్యత, సమగ్రత, సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ ఆశయాలను చాటిచెప్పే ఈ కార్యక్రమంలో పాల్గొనడం పట్ల ఆమె ఆనందం వ్యక్తం చేశారు. 30,తేదీన జరిగే ఈ పర్యటన ప్రజాప్రతినిధులకు జాతీయ స్థాయి కార్యక్రమాలపై అవగాహన పెంపొందించుకునే అవకాశంగా నిలవనుంది అన్నారు .ఈ పర్యటనకు వెళ్లడం పట్ల ఆమె ఆనందం వ్యక్తం చేశారు.

వివేకానంద విద్యానికేతన్ లో సురక్షిత్ బచ్ పన్ అభియాన్ కార్యక్రమం

పోక్సో చట్టంపై అవగాహన శిబిరం

కరీంనగర్ టౌన్ అక్టోబర్ 29(ప్రజాజ్యోతి): స్థానిక భగత్ నగర్ వివేకానంద విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో సురక్షిత్ బచ్ పన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ జడ్జి మరియు డిఎల్ఎస్ఏ సెక్రటరీ గౌరవ యశ్వంత్ సింగ్ పాల్గొని విద్యార్థినులకు బాలికలపై నేరాలకు, అఘాయిత్యాలకు పాల్పడితే న్యాయపరంగా చట్టాలు ఎంత కఠినంగా ఉన్నాయో, బాలికలకు రక్షణగా అవి ఎలా పనిచేస్తాయో వివరిస్తూ, ఎవరైనా సరే వేధింపులకు పాల్పడితే నిర్భయంగా తల్లిదండ్రులకు, సంరక్షకులకు లేదా పోలీస్ శాఖకు ఫిర్యాదు చేయాలని వారి పేర్లను కూడా గోప్యంగా ఉంచుతారని, అలాగే హెల్ప్ లైన్ నెంబర్ 1098 గుర్తుంచుకొని ఫిర్యాదు కూడా చేయవచ్చని సూచించారు. మంచి ఆత్మవిశ్వాసంతో బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. శిబిరంలో విద్యా సంస్థల చైర్మన్ కొమురయ్య సౌగాని మాట్లాడుతూ మన దేశం స్త్రీలను, దేవతలుగా ఆదిశక్తులుగా పూజిస్తుందని, అలాంటి మహిళలపై, చిన్నారులపై వేధింపులకు పాల్పడితే శిక్షించడానికి కఠిన చట్టాలు ఉన్నాయని, మొహమాటం లేకుండా వారు ఎక్కడైనా ఫిర్యాదు చేయవచ్చని, బాలికలపై ఎవరైనా సరే బెదిరింపులకు పాల్పడితే తమలో తామే మదన పడకుండా వారికి ఎవరైతే రక్షణగా ఉంటారో వారికి తప్పక విషయాన్ని తెలియజేయాలని, అలాగే ఆత్మ రక్షణ కొరకై కరాటే లాంటి శిక్షణ పొందాలని ఆకాంక్షిస్తూ, శిబిరంలో చెప్పిన న్యాయ పరమైన విషయాలను వినియోగించుకోవాలని, కార్యక్రమానికి విచ్చేసిన సీనియర్ సివిల్ జడ్జ్ యశ్వంత్ సింగ్, లీగల్ కౌన్సిల్ సభ్యులు తణుకు మహేష్, ఎలుగు తన్మయి గార్లను ఘనంగా సన్మానించి, ధన్యవాదములు తెలియజేశారు. కార్యక్రమంలో విద్యా సంస్థల డైరెక్టర్ రాజేశ్వరి సౌగాని, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కూల్ వ్యాన్ ఏర్పాటు

వ్యాన్ ఏర్పాటు చేసిన సర్పంచ్ ఎలుక అంజనేయులు

తిమ్మాపూర్,అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రయాణనికి ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు తెలుపగా ప్రభుత్వ పాఠశాల విద్యాభివృద్ధి సౌకర్యాల కల్పన, వారి ప్రయాణ ఇబ్బందుల పరిష్కారం కోసం సొంత ఖర్చులతో ప్రభుత్వ ప్రీ ప్రైమరి విద్యార్థుల కోసం మినీ స్కూల్ వ్యాన్ ను సర్పంచ్ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రీ ప్రైమరి విద్యార్థులు పాఠశాలకువెళ్లేందుకు,తిరిగి ఇంటికి చేరుకునేందుకు ఇబ్బందులు పడకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకువచ్చామని,విద్యార్థుల చదువు పట్ల ఆసక్తిని పెంపొందించడంతో పాటు, తల్లిదండ్రులకు ప్రయాణపరమైన ఇబ్బందులను తగ్గించేందుకు విద్యార్థుల సంక్షేమం, ప్రభుత్వ పాఠశాలల బలోపేతం,గ్రామ అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ మావంతు కృషి ఉంటూందని తెలిపారు.కార్యక్రమంలో సర్పంచ్ ఎలుక అంజనేయులు ఉపసర్పంచ్ ల్యాగల దేవేందర్ రెడ్డి వార్డు సభ్యులు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సుజాత,మహేందర్,ఎలుక మమత ఆయా దాడి స్వరూప విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వృత్తులు కుదేలు.. అప్పుల ఊబిలో విశ్వబ్రాహ్మణులు

బీసీ-బీ నుంచి బీసీ-ఏకు మార్చాలి..

రావుల రమేష్

కరీంనగర్, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి): తరతరాలుగా సంప్రదాయ కులవృత్తులపై ఆధారపడి జీవిస్తున్న విశ్వబ్రాహ్మణుల పరిస్థితి రోజురోజుకూ దయనీయంగా మారుతోందని రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం నాయకుడు రావుల రమేష్గురువారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. వృత్తులకు ఆదరణ తగ్గడం, బంగారం, వెండి ధరలు పెరగడం, పనులు తగ్గి ఆదాయం పడిపోవడంతో వృత్తిదారుల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకుంటున్నాయని తెలిపారు.పనులు లేకపోవడంతో అప్పుల భారం పెరిగి, ఆర్థిక ఒత్తిళ్లతో పాటు అనారోగ్య సమస్యలతోనూ పలువురు వృత్తిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. విశ్వబ్రాహ్మణుల సామాజిక, ఆర్థిక పరిస్థితులను ప్రభుత్వం సమగ్రంగా పరిశీలించి, వారిని బీసీ-బీ నుంచి బీసీ-ఏ వర్గంలోకి మార్చే అంశాన్ని చట్టబద్ధమైన ప్రక్రియ ప్రకారం పరిశీలించాలని కోరారు.కేవలం రిజర్వేషన్లతోనే సమస్య పరిష్కారం కాదని, సంప్రదాయ వృత్తుల పరిరక్షణకు ప్రత్యేక పథకాలు రూపొందించాలని సూచించారు. వృత్తిదారులకు ఆర్థిక సహాయం, సులభ రుణ సదుపాయాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, ఉపాధి అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.తరతరాలుగా సంప్రదాయ కళలు, వృత్తులను కాపాడుకుంటున్న విశ్వబ్రాహ్మణుల జీవనోపాధిని పరిరక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి, వారి సమస్యల పరిష్కారానికి సమగ్ర కార్యాచరణ రూపొందించాలని రావుల రమేష్ కోరారు.

గడువులోగా భూ పునఃసర్వే పూర్తి చేయాలి

- భూ భారతి దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం వద్దు
- తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ కోయ శ్రీహర్ష

సుల్తానాబాద్, అక్టోబరు 29 (ప్రజా జ్యోతి): భూ పునఃసర్వే పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. భూ భారతి కింద అందిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. గురువారం సుల్తానాబాద్ తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను, దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ పునఃసర్వే మొదటి విడతలో ఎంపిక చేసిన గ్రామాల్లో సర్వే పనులను నిర్ణీత షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహణలో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించాలని సూచించారు. పనుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. భూ భారతి కింద వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. దరఖాస్తుల పురోగతిపై నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని, గడువు దాటిన దరఖాస్తులు లేకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి రాకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. కార్యాలయానికి వచ్చే ప్రజల సమస్యలను ప్రాధాన్య క్రమంలో పరిష్కరించాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం భూ రికార్డులను సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ తనిఖీలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ వనజ, సుల్తానాబాద్ తహసీల్దార్ బషీరుద్దీన్, డిప్యూటీ తాసిల్దార్ శంకర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

అన్ని గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

- తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీజేపీ నిరసన..
- వినతిపత్రం అందజేత

సుల్తానాబాద్, అక్టోబర్ 29(ప్రజా జ్యోతి): మండలంలోని అన్ని గ్రామాల్లో వెంటనే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులను ఆదుకోవాలని బీజేపీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్‌రావు డిమాండ్ చేశారు. గురువారం సుల్తానాబాద్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు కూకట్ల నాగరాజు ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కడారి అశోక్‌రావు మాట్లాడుతూ.. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని విక్రయించుకునేందుకు కొనుగోలు కేంద్రాలు అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మండలంలోని అన్ని గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. దళారులకు తక్కువ ధరకు ధాన్యం విక్రయించి రైతులు నష్టపోకుండా కనీస మద్దతు ధరకు కొనుగోళ్లు చేపట్టాలన్నారు. కేంద్రాల్లో తూకం, గన్నీ సంచులు, రవాణా సదుపాయాలు కల్పించడంతోపాటు కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన డబ్బులను రైతుల ఖాతాల్లో సకాలంలో జమ చేయాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యల పరిష్కారానికి బీజేపీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లంక శంకర్, మాజీ మండల అధ్యక్షుడు కొమ్ము తిరుపతి యాదవ్, జిల్లా కోశాధికారి కామిని రాజేంద్రప్రసాద్, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు చాతరాజు రమేష్, కౌన్సిలర్ సమత కుమార్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు చిట్టవేణి సదయ్య, పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు మాటూరి లత, ప్రధాన కార్యదర్శి గుర్ల వెంకటేష్, పసేడ్ల రవి, గుండ వెంకటేష్, ఓజ్జా సతీష్, మారం రమేష్, వల్స సాయికిరణ్, ఆగంఢ్ల శంకర్, తిరుపతిరావు, చాతరాజు అజయ్, చాతరాజు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసు అమరవీరులకు ఘన నివాళి..

గాయత్రి కళాశాల విద్యార్థుల రక్తదానం

పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ 29, ప్రజా జ్యోతి: పోలీసు అమరవీరుల త్యాగాలకు ఘన నివాళిగా భారతీయ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో పెద్దపల్లిలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో గాయత్రి జూనియర్, డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రక్తదానం ద్వారా మానవత్వాన్ని చాటుతూ, ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడేందుకు తమ వంతు సహకారం అందించారు. ప్రాణదానం కంటే గొప్ప దానం లేదనే సందేశాన్ని చాటుతూ సామాజిక బాధ్యతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధినేత అల్లంకి శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సమ్మద్‌తో పాటు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

భోజనశాల భవన పనులు పూర్తి చేయించిన పూర్వ విద్యార్థులు

చొప్పదండి, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి): చొప్పదండి మండలం గుమ్లాపూర్ గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో భోజనశాల భవన నిర్మాణ పనులు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల మధ్యలోనే నిలిచిపోయాయి. కాంట్రాక్టర్ పనులు పెండింగ్ పెట్టి వెళ్లిపోవడంతో, విద్యార్థుల మధ్యాహ్న భోజనం కోసం ఏర్పాటు చేసిన డైనింగ్ హాల్‌కు చాలా రోజులుగా తలుపులు లేవు. దీంతో ఆ గదిలోకి పాములు, ఇతర విషపురుగులు జంతువులు వస్తున్నాయి. విద్యార్థులు భోజనం చేసే సమయంలో అవి రావడంతో విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు.విద్యార్థులు పడుతున్న ఈ ఇబ్బందిని పాఠశాల ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థుల దృష్టికి తీసుకువచ్చారు. దీనితో పూర్వ విద్యార్థులు సుంకరి మోహన్, గడుగు జితేందర్, ముస్కే వెంకటరెడ్డి, మండల అనిల్, బిసవేణి రాజశేఖర్ గౌడ్ లు ముందుకు వచ్చి డైనింగ్ హాల్‌కు సంబంధించిన తలుపుల పనులను తమ సొంత ఖర్చుతో పూర్తి చేశారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాల అవసరాలకు ఎప్పుడైనా సహాయం చేయడానికి ముందుకు వస్తామని అన్నారు.

వెదురుగట్టలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

చొప్పదండి, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి): చొప్పదండి మండలం వెదురుగట్ట గ్రామంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత పదేళ్ల భారాస ప్రభుత్వంలో పేదలకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, కానీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన ప్రతి ఒక్కరికీ కార్డు అందించడంతో పాటు సన్న బియ్యంతో వారి కడుపు నింపుతున్నమన్నారు. ఎమ్మెల్యే సత్యం కృషి, పట్టుదలతో మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు దూసుకెళ్తుందన్నారు. అనంతరం అధికారులతో కలిసి లబ్దిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వెదురుగట్ట సర్పంచ్ పెంచాల శ్రీనివాస్, ఆర్నకొండ సింగిల్ విండో చైర్మన్ మనోహర్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చందు,ఉప సర్పంచ్ మారం సమత, నాయకులు వల్లాల కృష్ణహరి,నెరుమట్ల మల్లేశం, చిలుక సంజీవ్,అద్దగుంట శంకర్,సింగిల్ విండో డైరెక్టర్ కుర్ర రాజయ్య,అఖిల్ గౌడ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు షూల పంపిణీ..

ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 29 ప్రజా జ్యోతి :
ఎల్లారెడ్డిపేట మండలం గ్రామపంచాయతీ పాఠశాలలో విద్యార్థులు విద్యార్థులకు అందజేసిన బూట్లను ను పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ సర్పంచ్ ముడావత్ సరోజ చంద్రు నాయక్ ఉప సర్పంచ్ జెట్టికిషన్ విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు గణాధి శ్రీనివాస్ పద్మ తదితరులు పాల్గొన్నారు .

సర్పంచ్ ను సన్మానించిన మహిళా సంఘాల సభ్యులు

ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 29(ప్రజాజ్యోతి):
ఎల్లారెడ్డిపేట మండలం బండలింగంపల్లి గ్రామంలో మహిళ సంఘాల భవనాలను ఏకకాలంలో పూర్తి చేసినందుకు పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క సర్పంచ్ గ్రామ సర్పంచ్ నర్సాగౌడ్ ను బుధవారం జరిగిన పంచాయతి రాజ్ పనుల పురోగతిపై జరిగిన సమీక్ష సమావేశంలో అభినందించగా స్థానిక మహిళా సంఘాల సభ్యులు నర్సాగౌడ్ ను శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సీసీ లద్దునూరి రమణ యాదవ్ తో పాటు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

పరామర్శ..

ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 29(ప్రజా జ్యోతి) :
ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలు విరిగి విశ్రాంతి తీసుకుంటున్న రాష్ట్ర రజక సంఘం అధ్యక్షులు, మాజీ ఏఎంసీ చైర్మన్ అక్కరాజు శ్రీనివాస్‌ను ఈరోజు జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎల్లారెడ్డిపేట ప్యాక్స్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ నాలకొండ రాఘవరెడ్డి పరామర్శించారు.

ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచిన చిట్టినేని మాధవి వెంకటేశ్వర్ రావు

- బాలయ్య కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం..
- నిత్యావసర సరుకుల పంపిణీ

ముస్తాబాద్, అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి):
ఆర్థిక ఇబ్బందులతో మృతి చెందిన మద్దికుంట బాలయ్య కుటుంబానికి గూడెం గ్రామానికి చెందిన చిట్టినేని మాధవి వెంకటేశ్వర్ రావు ఆపన్నహస్తం అందించారు. మానవత్వంతో స్పందించి బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన బాలయ్య సుమారు పది రోజుల క్రితం ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో చెరువులో పడి మృతి చెందాడు. దీంతో ఆయన కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఈ విషయం తెలుసుకున్న గూడెం గ్రామానికి చెందిన చిట్టినేని మాధవి వెంకటేశ్వర్ రావు బాధిత కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకుని, రెండు రోజుల క్రితం బియ్యంతో పాటు నిత్యావసర సరుకులను అందజేశారు. మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొమ్మటి రాజమల్లు ఈ విషయాన్ని తెలియజేయడంతో స్పందించిన మాధవి వెంకటేశ్వర్ రావు గురువారం బాలయ్య కుటుంబ సభ్యులకు రూ. 5,000 ఆర్థిక సహాయం అందజేశారు. కష్టకాలంలో తమ కుటుంబానికి అండగా నిలిచి, ఆర్థిక సహాయం అందించిన చిట్టినేని మాధవి వెంకటేశ్వర్ రావుకు బాలయ్య కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ గ్రామ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొంపెల్లి సురేందర్ రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గజ్జల రాజు, గూడెం మాజీ సర్పంచ్ చిట్టినేని సరిత శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ గుండెల శ్రీనివాస్, ముస్తాబాద్ వార్డు సభ్యులు రంజాన్ రాజలింగం, వేణు, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, శీలం పద్మా వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో నవీన్ జన్మదిన వేడుకలు

- వృద్ధుల నడుమ కేక్ కటింగ్, అన్నదానం
- సేవా దృక్పథంతో యువత సాగాలి: నవీన్

వేములవాడ, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి):
వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్ తన జన్మదిన వేడుకలను తంగళ్లపల్లి మండల కేంద్రంలోని వృద్ధాశ్రమంలో గురువారం ఆప్యాయంగా జరుపుకున్నారు. ఆడంబరాలకు తావులేకుండా వృద్ధుల నడుమ కేక్ కట్ చేసి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఆశ్రమవాసులకు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేసి స్వయంగా అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ ఆర్భాటాలతో వేడుకలు చేసుకోవడం కంటే ఆసరా లేని వృద్ధులకు, నిరుపేదలకు సేవ చేయడంలోనే నిజమైన ఆత్మసంతృప్తి లభిస్తుందని పేర్కొన్నారు. జీవిత సంధ్యలో ఉన్న వృద్ధులకు అండగా నిలవాల్సిన సామాజిక బాధ్యత అందరిపైనా ఉందన్నారు. యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజకీయాలతో పాటు సామాజిక, సేవా కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుంటామని స్పష్టం చేశారు. యువతరం సేవా దృక్పథాన్ని అలవర్చుకుని బాధితులకు చేయూతగా నిలవాలని పిలుపునిచ్చారు. అనంతరం వృద్ధాశ్రమ నిర్వాహకులు, వృద్ధులు నవీన్‌ను శాలువాతో సత్కరించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ప్రతినిధులు, మండల, గ్రామ స్థాయి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద బాధితులు పీఎం రహత్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి జిల్లా ఎస్పీ

జిల్లాలోని 07 ఆసుపత్రుల్లో రూ.1.5 లక్షల వరకు నగదు రహిత వైద్య సేవలు

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి):
రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు సకాలంలో వైద్య చికిత్స అందించి, వారి ప్రాణాలను కాపాడే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం రహత్ (PM RAHAT) పథకంపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే సూచించారు. జిల్లా పరిధిలో మొత్తం 07 ఆసుపత్రుల్లో ఈ పథకం కింద వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని అర్హత నిబంధనలకు అనుగుణంగా రూ. 1.5 లక్షల వరకు గరిష్ఠంగా ఏడు రోజుల పాటు నగదు రహిత వైద్య చికిత్స పొందవచ్చని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే బాధితులకు వీలైనంత త్వరగా వైద్య సహాయం అందించడం అత్యంత కీలకమని ప్రమాదంలో గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించి, అత్యవసర వైద్య చికిత్స అందేలా సహకరించాలని ప్రజలకు సూచించారు. ప్రమాద బాధితులకు సకాలంలో చికిత్స అందించడం ద్వారా ప్రాణాపాయ పరిస్థితులను నివారించవచ్చని తెలిపారు. రోడ్డు ప్రమాద బాధితులకు సహాయం చేయడానికి ప్రజలు ముందుకు రావాలని, ప్రమాదం జరిగినప్పుడు క్షతగాత్రులను ఆదుకోవడంలో నిర్లక్ష్యం చేయవద్దని అత్యవసర పరిస్థితుల్లో 112కు కాల్ చేసి పోలీసుల సహాయం పొందాలని సూచించారు. అదేవిధంగా, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించేవారు సీటు బెల్ట్ పెట్టుకోవాలని, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని ఎస్పీ సూచించారు.

ఎల్‌నినో సవాళ్లను అధిగమిద్దాం.. ఆయిల్‌పామ్ తోటలను కాపాడుకుందాం

- నీటి సంరక్షణతోనే ఆయిల్‌పామ్ సాగుకు భరోసా
- జిల్లా ఉద్యాన అధికారి గడ్డం శ్యాంప్రసాద్

పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ 29, ప్రజా జ్యోతి:
ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో వర్షపాతం తగ్గి, భూగర్భ జలాల లభ్యతపై ప్రభావం పడే అవకాశం ఉన్నందున ఆయిల్‌పామ్ రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల అధికారి గడ్డం శ్యాంప్రసాద్ సూచించారు. నీటి సంరక్షణ, శాస్త్రీయ యాజమాన్య పద్ధతులతో ఆయిల్‌పామ్ తోటలను కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. గురువారం జిల్లాలోని గట్టు సింగారంలో దుర్గంపూడి కమలాకర్‌రెడ్డికి చెందిన ఆయిల్‌పామ్ తోటను ఆయన సందర్శించి పంట పరిస్థితులను పరిశీలించారు. ఆయిల్‌పామ్ దీర్ఘకాలిక ఆదాయాన్ని అందించే వాణిజ్య పంట అని, అధిక దిగుబడులు సాధించాలంటే నిరంతర నీటి లభ్యతతోపాటు సమతుల్య పోషక యాజమాన్యం అవసరమని శ్యాంప్రసాద్ తెలిపారు. డ్రిప్ ఇరిగేషన్ ద్వారా నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని, తోటల్లో ఎండిన ఆకులు, ఇతర సేంద్రియ పదార్థాలతో మల్చింగ్ చేపట్టి నేలలో తేమను కాపాడాలని సూచించారు. నీటి లభ్యతను బట్టి శాస్త్రీయ పద్ధతిలో తడులు అందించాలని, సేంద్రియ ఎరువులు, సమతుల్య పోషకాలతో మొక్కల ఆరోగ్యాన్ని, పుష్పగుచ్ఛాల అభివృద్ధిని కాపాడుకోవాలని తెలిపారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి భవిష్యత్తు అవసరాలకు వినియోగించుకునేందుకు వ్యవసాయ కుంటలు, ఇతర నీటి నిల్వ పద్ధతులను అవలంబించాలని సూచించారు. కొత్తగా ఆయిల్‌పామ్ సాగు చేపట్టే రైతులు ముందుగా దీర్ఘకాలిక నీటి వనరుల లభ్యతను నిర్ధారించుకోవాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, డ్రిప్ పరికరాలు, యాంత్రీకరణ సదుపాయాలను అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు ఉద్యాన శాఖ అధికారుల సాంకేతిక సూచనలు పాటిస్తూ నీటి పొదుపునకు ప్రాధాన్యమిస్తే ఎల్‌నినో ప్రభావంతో ఎదురయ్యే సవాళ్లను కొంతమేర అధిగమించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల ఆయిల్ కంపెనీ ముఖ్య కార్యనిర్వహణ అధికారి కేశు కళ్యాణ్‌కర్, ఉద్యాన విస్తరణ అధికారి రాము, ఫీల్డ్ ఆఫీసర్ అరవింద్, జైన్ డ్రిప్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

వ్యాధుల నిర్ధారణలో ల్యాబ్ టెక్నీషియన్ల పాత్ర కీలకం

సంక్రమిత వ్యాధులను ముందుగానే గుర్తించి చికిత్స అందించాలి

పెద్దపల్లి ప్రతినిధి,అక్టోబర్ 29 ప్రజా జ్యోతి:
సంక్రమిత వ్యాధులను ముందుగానే గుర్తించి, ఖచ్చితమైన పరీక్షల ద్వారా నిర్ధారించి, బాధితులకు సకాలంలో తగిన చికిత్స అందించడంలో ల్యాబ్ టెక్నీషియన్ల పాత్ర అత్యంత కీలకమని ఇన్‌చార్జి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్‌రెడ్డి అన్నారు. ప్రతి ల్యాబ్ టెక్నీషియన్ శాస్త్రీయ అవగాహనతో పరీక్షలు నిర్వహించి, ఖచ్చితమైన ఫలితాలు అందించాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు గురువారం పెద్దపల్లి జిల్లా సమీకృత కలెక్టరేట్ సముదాయంలోని 207వ గదిలో ల్యాబ్ టెక్నీషియన్లకు పునశ్చరణ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ సుధాకర్‌రెడ్డి అధ్యక్షత వహించగా, టీ-హబ్ ల్యాబ్ టెక్నీషియన్ వి. శ్రీనివాస్ శిక్షణ కార్యక్రమం ఉద్దేశాలు, లక్ష్యాలను వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, మెదడువాపు వంటి వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యాధి లక్షణాలను ముందుగానే గుర్తించి అవసరమైన పరీక్షలు నిర్వహించడం ద్వారా వ్యాధి నిర్ధారణ వేగవంతమవుతుందని తెలిపారు. ల్యాబ్ టెక్నీషియన్లు విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరించి, పరీక్షల ఫలితాలను ఖచ్చితంగా వెల్లడిస్తే వైద్యాధికారులు రోగులకు సకాలంలో సరైన చికిత్స అందించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ సంజనేష్, డాక్టర్ లక్ష్మీ భవాని, డాక్టర్ అతుల్య, సబ్‌యూనిట్ అధికారులు రవీందర్, అంజయ్యతోపాటు జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ల్యాబ్ టెక్నీషియన్లు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

అంబేద్కర్ నగర్ పాఠశాలలో షూ పంపిణీ..

ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి):
ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపెల్లి అంబేద్కర్ నగర్ పాఠశాలలో గురువారం రోజు ప్రభుత్వం నుంచి వచ్చిన బూట్లను గ్రామ సర్పంచి కొండ రమేష్ గౌడ్ వార్డు సభ్యుడు అంది దేవరాజు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కల్పన పాల్గొన్నారు.

జాతీయ స్థాయి స్కిప్పింగ్ పోటీలకు దుర్శేడ్ విద్యార్థి

ఆంజనేయులుకు కాంగ్రెస్ నేతల ఆర్థిక సాయం

కరీంనగర్ రూరల్, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి):
దుర్శేడ్ జెడ్పీహెచ్ఎస్‌లో పదో తరగతి చదువుతున్న మ్యాకల ఆంజనేయులు జాతీయ స్థాయి స్కిప్పింగ్ పోటీలకు ఎంపికయ్యాడు. కరీంనగర్ నగరపాలక సంస్థ నాలుగో డివిజన్ పరిధిలోని గోపాలపురానికి చెందిన ఆంజనేయులు డెహ్రాడూన్‌లో జరగనున్న జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనాల్సి ఉంది. అయితే ఆర్థిక ఇబ్బందుల కారణంగా పోటీలకు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదు-రవుతున్నాయని తెలుసుకున్న నాలుగో డివిజన్ కాంగ్రెస్ నాయకులు స్పందించి అతడికి ఐదువేల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాదె శివరాం మాట్లాడుతూ.. ఆర్థిక పరిస్థితులు విద్యార్థుల ప్రతిభకు అడ్డంకిగా మారకూడదన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచే యువతను ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. జాతీయ స్థాయి పోటీల్లో ఆంజనేయులు ప్రతిభ కనబరిచి కరీంనగర్‌కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, మురళి, క్రాంతి, పెంతల వంశీ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు

లేబర్ అధికారులను నియమించండి

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి):
రాజన్న సిరిసిల్ల జిల్లాలో లేబర్ అధికారులను నియమించాలని సరియైన సిబ్బంది లేనందువలన కార్మికులు ఇబ్బంది పడుతున్నారని అయన అన్నారు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం వినత పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు, ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు మరియు కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి భవన నిర్మాణ సంఘం పిట్టల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

చందుర్తి మండలం మూడపెల్లిలో యంగ్ ఇండియా

ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యాలయం పనుల పరిశీలన

వేములవాడ,అక్టోబర్,29:(ప్రజాజ్యోతి.

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యాలయం నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. చందుర్తి మండలం మూడపెల్లిలో టీ జీ ఈ డబ్ల్యూ ఐడీసీ ఆధ్వర్యంలో రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యాలయం పనులు కొనసాగుతుండగా, జిల్లా కలెక్టర్ గురువారం పరిశీలించారు. ఆవరణలో నిర్మాణ పనులు కొనసాగుతుండగా, క్షేత్రస్థాయిలో పరిశీలించి.. అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యాలయాలు నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. అధికారులు ప్రణాళిక ప్రకారం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పనులు పూర్తి చేసి.. అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. పరిశీలనలో వేములవాడ ఆర్డీఓ కేవస్‌బీ కుమారి, టీజీఈడబ్ల్యూఐడీసీ ఈఈ రామకృష్ణ, తహసీల్దార్ భూపతి, ఏఈ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మొర్రపూర్, గూడూరు గ్రామాల్లో భూ రీ-సర్వే పనుల పరిశీలన

భూ రికార్డులను పరిశీలించిన అధికారులు..

సమన్వయంతో రీ-సర్వే పనుల నిర్వహణ

ముస్తాబాద్, అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి):

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల పరిధిలోని మొర్రపూర్, గూడూరు గ్రామాల్లో గురువారం భూ రీ-సర్వే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రీ-సర్వేకు సంబంధించిన భూ రికార్డులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. సంబంధిత సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ రీ-సర్వే పనులను కొనసాగించారు. ఈ కార్యక్రమంలో ఏడీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాస్, తహసీల్దార్, సిరిసిల్ల డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే వెంకటాచారి, డిప్యూటీ తహసీల్దార్, గిర్దావర్‌తో పాటు సర్వే సిబ్బంది పాల్గొన్నారు. గ్రామాల్లో భూములకు సంబంధించిన రికార్డులను పరిశీలిస్తూ, రీ-సర్వే ప్రక్రియలో భాగంగా చేపట్టాల్సిన పనులను సమన్వయంతో నిర్వహించారు. భూ రికార్డుల పరిశీలనతో పాటు సర్వే పనుల పురోగతిని అధికారులు సమీక్షించారు.

ఇందిరమ్మ ఇండ్లు త్వరితగతిన పూర్తి చేయించాలి

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి అక్టోబర్ -29 (ప్రజాజ్యోతి)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, నిర్మాణం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్. మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, హౌసింగ్ ఏఈలతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై మండలాల వారిగా సమీక్ష చేశారు. జిల్లాలో ఇప్పటిదాకా 6,465 ఇండ్లకు ముగ్గు పోశామని, 5,479 ఇండ్లు బేస్మెంట్ లెవెల్లో, 4, 858 ఇండ్లు గోడల లెవెల్ లో, 4,585 స్లాబ్ లెవెల్లో, 3,934 ఇండ్లు పూర్తి అయ్యాయని జిల్లా కలెక్టర్ వెల్లడించారు. ముగ్గు పోసిన వారితో ఇంటి నిర్మాణ పనులు మొదలు పెట్టించాలని, బేస్మెంట్ వరకు పూర్తి చేసిన వారిని గోడల వరకు, అక్కడి నుంచి స్లాబ్ లెవెల్ కు, తుది దశ పనులు పూర్తి చేసేలా. ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలని ఆదేశించారు. జిల్లాలో గుడిసెల్లో ఉంటున్న వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని, త్వరితగతిన నిర్మాణ ప్రక్రియ మొదలు పెట్టాలని సూచించారు. రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల కింద మంజూరు అయిన ఇండ్ల పై

ఆరా తీసి. వాటి పురోగతిపై అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఎంపీడీఓ ఇండ్ల పురోగతిని పరిశీలించాలని సూచించారు. పురోగతిలో ఉన్న ఇండ్ల ఫోటోలు ఎప్పటికప్పుడు హౌసింగ్ ఏఈలు ఆన్లైన్‌లో అప్ లోడ్ చేయాలని, లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ అవుతున్నాయని వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో ఎంపీడీఓలు, హౌసింగ్ అధికారులు సమావేశమై వేగంగా ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా అవగాహన కల్పించాలని, ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకునేలా వివరించాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, హౌసింగ్ అధికారులు సమన్వయంతో ఇండ్ల నిర్మాణాలను ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఉత్తమ పనితీరు ప్రదర్శించిన బోయినపల్లి, ఇల్లంతకుంట మండలాల అధికారులు, సిబ్బందిని జిల్లా కలెక్టర్ అభినందించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఇంచార్జి హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఖాజా

- **ఆర్థిక సహాయం సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలి**
- **ఇందిరమ్మ ఇండ్ల పురోగతిలో ఉత్తమ ప్రతిభ చూపిన బోయినపల్లి, ఇల్లంతకుంట అధికారులకు అభినందనలు**
- **ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్..**

ముజాఫరుద్దీన్, జిల్లా పంచాయతీ అధికారి వీర భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన

సిరిసిల్ల రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కుమారి గడ్డం మేఘన

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి):

విద్యార్థులు జీవితంలో ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకొని, వాటిని సాధించేందుకు పట్టుదలతో, క్రమశిక్షణతో, నిరంతరం కృషి చేయాలని సిరిసిల్ల రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కుమారి గడ్డం మేఘన అన్నారు. గురువారం రోజున జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాల, గీతానగర్ లో తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ గారి ఆదేశాలతో, జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి.వి.నీరజ గారి సూచనలతో బాలల హక్కులపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా "సురక్షిత్ బచ్పన్ అభియాన్"పేరుతో జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న పాఠశాలల స్థాయి అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పోక్సో చట్టం ప్రకారం, పిల్లలపై లైంగిక వేధింపులు

లేదా అనుచిత ప్రవర్తనకు సంబంధించిన సంఘటనలు జరిగినప్పుడు వాటిని నిర్భయంగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని, బాధిత పిల్లలకు తక్షణ రక్షణ, న్యాయ సహాయం అందించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. పిల్లలపై లైంగిక నేరాలు జరిగినప్పుడు వాటిని దాచిపెట్టకుండా, చట్టప్రకారం సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని, బాధిత పిల్లల వ్యక్తిగత వివరాల గోప్యతను కాపాడుతూ వారికి మానసిక ధైర్యం, భరోసా కల్పించాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఇంచార్జి హెడ్ మాస్టర్ వి.తిరుపతి, లోక్ అదాలత్ సభ్యులు చింతోజు భాస్కర్, న్యాయవాదులు ఆడెపు వేణు, కళ్యాణి, కుంట శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

కోనరావుపేటను కరువు మండలంగా ప్రకటించాలి

వడగళ్ల వానతో నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం చెల్లించాలి

బీజేపీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ధర్నా

కోనరావుపేట,అక్టోబర్. 29(ప్రజాజ్యోతి): కోనరావుపేట మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి, గతంలో వడగళ్ల వానతో పంటలు నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం నిమ్మపెల్లి క్రాస్ రోడ్ వద్ద బీజేపీ మండల అధ్యక్షుడు మిర్యాల్కర్ బాలాజీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్న రైతులకు తక్షణమే న్యాయం చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు బాలాజీ మాట్లాడుతూ, గతంలో కురిసిన వడగళ్ళ వాన కారణంగా పంటలు దెబ్బతిని తీవ్రంగా నష్టపోయిన రైతులకు ఇప్పటివరకు అందాల్సిన నష్టపరిహారాన్ని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు నష్టపోయిన రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పెట్టుబడుల కోసం చేసిన అప్పులు తీర్చలేక సత మతమవుతున్నారని పేర్కొన్నారు. రైతుల కష్టాలను ప్రభుత్వం గుర్తించి, నష్టపరిహారం అందించే చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే కోనరావుపేట మండలంలో నెలకొన్న వ్యవసాయ పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కరువు పరిస్థితుల కారణంగా రైతులు పంటల సాగు విషయంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వ్యవసాయంపై ఆధారపడిన కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం సూచించిన విధంగా కొన్ని పంటలు సాగు చేయవద్దని, ముఖ్యంగా వాతావరణ పరిస్థితులు, అల్పపీడన ప్రభావం వంటి కారణాలతో పంటల సాగుపై ఆంక్షలు లేదా సూచనలు ఎదుర్కొంటున్న రైతులకు ప్రత్యామ్నాయ సహాయం అందించాలని బీజేపీ నాయకులు కోరారు. పంటలు వేయవద్దని సూచించిన సందర్భాల్లో రైతులకు కలిగే ఆర్థిక నష్టాన్ని పరిగణనలోకి తీసుకొని నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రైతులకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వడంతో పాటు, వారి జీవనోపాధికి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం తగిన భరోసా కల్పించాలని పేర్కొన్నారు. రైతుల సమస్యల పరిష్కారం, పంట నష్టాలకు పరిహారం, కరువు మండల ప్రకటన వంటి ప్రధాన డిమాండ్లతో బీజేపీ ఆధ్వర్యంలో ఈ ధర్నా నిర్వహించినట్లు నాయకులు తెలిపారు. రైతులకు న్యాయం జరిగే వరకు వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి ఎక్కలదేవి జలంధర్, మండల ఉపాధ్యక్షుడు చింతల పరశురాములు, సీనియర్ నాయకులు వామన్, చల్ల జితేందర్ రెడ్డి, కదర్ల వికాస్, వేల్పుల మైపాల్, మోతుకూ బాను, గుండా శ్రీకాంత్, పిల్లి వెంకటేష్, బాలరాజ్, బూత్ అధ్యక్షులు చౌటపల్లి వెంకటి, ధూర్ల శంకర్, పొన్నం మహేష్, రాపోలు శ్రీనివాస్, మల్లేశం, కట్లే ప్రదీప్, సుధాగోని సాయికృష్ణ, తిరుపతి, అంకమల్ల శంకర్, గిరి గట్టయ్య, రాములు, విఠల్‌తో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా మున్నూరు కాపుల ఐక్యతే లక్ష్యం

- జనాభా లెక్కల కోసం ప్రతి ఒక్కరూ సభ్యత్వం నమోదు చేసుకోవాలి
- మున్నూరు కాపు సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కొండ దేవయ్య

కరీంనగర్ టౌన్ అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి): మున్నూరు కాపుల జనాభాపై స్పష్టమైన గణాంకాలు సాధించడంతోపాటు, రాష్ట్రవ్యాప్తంగా కుల బాంధవులందరినీ ఒకే వేదికపైకి తీసుకురావడమే లక్ష్యంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలంగాణ మున్నూరు కాపు సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు దేవయ్య తెలిపారు. రాజకీయ పార్టీలకు అతీతంగా కుల ఐక్యతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. గురువారం కరీంనగర్ నగరంలోని రాధా హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయాలకతీతంగా ఐక్యత రావాలి, రాష్ట్రంలో మున్నూరు కాపులు వివిధ రాజకీయ పార్టీల్లో ఉన్నప్పటికీ, కుల ప్రయోజనాల విషయంలో మాత్రం ఐక్యంగా ఉండాలని దేవయ్య అన్నారు. వ్యక్తిగత రాజకీయ ప్రయోజనాల కంటే సామాజిక అభివృద్ధికి ప్రాధాన్యమివ్వాలని సూచించారు. గత రెండు దశాబ్దాలుగా మున్నూరు కాపుల సంఘటిత శక్తి కోసం పనిచేస్తున్నానని, ఉమ్మడి పది జిల్లాల నుంచి ప్రస్తుత 33 జిల్లాల వరకు సంఘాల ఏర్పాటు, నాయకత్వ నిర్మాణంలో భాగస్వామినయ్యానని వివరించారు.

జనాభా లెక్కల్లో వ్యత్యాసాలపై ఆవేదన

మున్నూరు కాపుల జనాభా విషయంలో వేర్వేరు సర్వేల్లో భిన్నమైన గణాంకాలు వెల్లడవుతున్నాయని దేవయ్య పటేల్ పేర్కొన్నారు. తమ అంచనా ప్రకారం రాష్ట్రంలో మున్నూరు కాపుల జనాభా సుమారు 51 లక్షలు ఉండగా, గతంలో నిర్వహించిన కుటుంబ సమగ్ర సర్వేలో 28 లక్షలుగా నమోదైందని తెలిపారు. తాజా కులగణనలోనూ తమ జనాభా తక్కువగా నమోదైందని ఆరోపించారు. ఈ గణాంకాలపై స్పష్టత రావాలంటే ప్రతి కుటుంబం సభ్యత్వ నమోదు చేసుకోవాలని కోరారు.

కార్పొరేషన్ ఏర్పాటు.. నిధుల విడుదల ఏవీ?

మున్నూరు కాపుల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి, తగిన నిధులు కేటాయించాలని ప్రభుత్వాలను కోరుతున్నామని దేవయ్య పటేల్ తెలిపారు. విద్యార్థుల కోసం హాస్టల్ భవనం నిర్మాణానికి రెండు ఎకరాల స్థలం, నిధులు కేటాయించాలని గతంలో పలువురు ప్రజాప్రతినిధులు, మంత్రులను కలిసి విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. హామీలు ఇచ్చినా ఆశించిన స్థాయిలో కార్యరూపం దాల్చలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మున్నూరు కాపు జనాభా, సామాజిక పరిస్థితికి అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

అన్ని పార్టీల నేతలు స్పందించాలి

రాష్ట్రంలో వివిధ పార్టీల్లో ఉన్న మున్నూరు కాపు ప్రజాప్రతినిధులు తమ సామాజిక వర్గ అభివృద్ధి కోసం సమష్టిగా కృషి చేయాలని దేవయ్య పటేల్ కోరారు.

ప్రపంచవ్యాప్తంగా ఉన్నవారికీ సభ్యత్వం

తెలంగాణలోనే కాకుండా దేశవిదేశాల్లో నివసిస్తున్న మున్నూరు కాపులందరూ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగస్వాములు కావాలని దేవయ్య పటేల్ పిలుపునిచ్చారు. పుట్టిన బిడ్డ నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరి వివరాలు నమోదు చేయడం ద్వారా సంఘం వద్ద సమగ్ర సమాచారం అందుబాటులోకి వస్తుందని చెప్పారు. ఇందుకోసం వెబ్‌సైట్ ద్వారా సభ్యత్వ నమోదు చేపడుతున్నట్లు వెల్లడించారు. ప్రతి కుటుంబంలోని సభ్యులందరూ సుమారు పది నిమిషాలు కేటాయించి నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం కమిటీ సభ్యులు కోల అన్నారెడ్డి, ఎర్రం రాజు రెడ్డి,నామిని సత్యనారాయణ కాసరాజు పటేల్ జల్లోజి శ్రీనివాస్, డాక్టర్ సందీప్ పు రెళ్ళ సరోజ, అరుణ, కుంట సుజాత తదితరులు పాల్గొన్నారు...

ఎస్ఐఆర్‌పై కాంగ్రెస్‌ది దుష్ప్రచారం

- ఓటరు జాబితా సవరణ సాకుతో కాంగ్రెస్ రాజకీయం చేయడం దుర్మార్గం
- ఈవీఎంలు, బ్యాలెట్ ఓటములను తట్టుకోలేకే కృత్రిమ ఆందోళనలు
- గతంలో పదిసార్లు కాంగ్రెస్ హయాంలోనే ఎస్ఐఆర్ ప్రక్రియ
- అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడమే బీజేపీ లక్ష్యం

కరీంనగర్, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి):
కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఆదరణ పూర్తిగా తగ్గిపోయిందని, గతంలో 45 శాతంగా ఉన్న ఆ పార్టీ ఓటు బ్యాంక్ ప్రస్తుతం 20 శాతానికి పడిపోయిందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు విమర్శించారు. గురువారం కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఎన్నికల్లోనూ ఓటమే ఎదురుకావడంతో ఏం చేయాలో తోచక, గత నెల రోజులుగా 'ఎస్ఐఆర్' ప్రక్రియ సాకుతో కాంగ్రెస్ నాయకులు ఆందోళనలకు తెరలేపారని మండిపడ్డారు. ఈవీఎంల పై నిరాధార ఆరోపణలు చేసిన కాంగ్రెస్, బ్యాలెట్ విధానంలో జరిగిన ఎన్నికల్లోనూ తుడిచిపెట్టుకుపోయిందని ఎద్దేవా చేశారు.

మరణించిన, డూప్లికేట్ ఓట్ల తొలగింపుపై ఎందుకీ ఆక్రోశం?

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు 12 సార్లు ఎస్ఐఆర్ ప్రక్రియ చేపట్టగా, అందులో 10 సార్లు కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడే జరిగిందని సునీల్ రావు గుర్తుచేశారు. 2004 తర్వాత మళ్లీ 2026లో ఎన్నికల సంఘం ఓటరు జాబితాను ప్రక్షాళన చేస్తుంటే కాంగ్రెస్ అడ్డుకునే ప్రయత్నం చేయడం సిగ్గుచేటన్నారు. దేశంలో ప్రతి సంవత్సరం మరణిస్తున్న లక్షలాది మంది పేర్లను, వేరే ప్రాంతాలకు షిఫ్ట్ అయిన వారి డూప్లికేట్ ఓట్లను తొలగిస్తుంటే కాంగ్రెస్‌కు వచ్చిన నష్టమేమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. 2025 తర్వాత దేశంలో సుమారు రెండున్నర కోట్ల మంది యువత కొత్తగా ఓటర్లుగా నమోదయ్యారని స్పష్టం చేశారు.

మోదీ ప్రజాదరణను చూసి కాంగ్రెస్ భయం

ఎస్ఐఆర్ ప్రక్షాళన తర్వాత జరిగిన పలు రాష్ట్రాల ఎన్నికల్లో పోలింగ్ శాతం 90 శాతానికి పైగా పెరిగిందని, ఓటరు జాబితా పారదర్శకంగా మారడమే దీనికి నిదర్శనమని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ప్రశ్నించినా ఎస్ఐఆర్ అక్రమాలపై కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క ఆధారమూ చూపించలేకపోయిందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం సాధిస్తున్న అభివృద్ధిని చూసి ఓటమి భయంతో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ఇటువంటి అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రధానిపై పరుష పదజాలం వాడితే బీజేపీ పరపతి తగ్గదని, చిల్లర రాజకీయాలు మానుకోవాలని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో కార్పొరేటర్లు వంగల పవన్, కొంపెల్లి రామణ్, బండారి వేణు, బండ రమణారెడ్డి, గాజ శివరాం, మేకల వెంకటేష్, బీజేపీ నాయకులు కటకం లోకేష్ కుమార్, బండి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా భూపేందర్ కౌర్

ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు రాష్ట్ర కార్యవర్గంలో కీలక బాధ్యతలు

కరీంనగర్, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి):
తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య ఆధ్వర్యంలోని మైనారిటీ గురుకుల విద్యాసంస్థల విభాగం రాష్ట్ర కార్యవర్గంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన పలువురు ఉపాధ్యాయులకు కీలక బాధ్యతలు లభించాయి. రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా భూపేందర్ కౌర్, రాష్ట్ర కార్యదర్శిగా డాక్టర్ ఓల్లాల శ్రీనివాస్, సామాజిక మాధ్యమాల బాధ్యుడిగా రేవోజు స్వామి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలిగా జి. సంధ్య ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లోని రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి అధ్యక్షతన నిర్వహించిన విస్తృత సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి హక్కుల పరిరక్షణ, సంఘం బలోపేతంపై చర్చించారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ, మైనారిటీ గురుకుల విద్యాసంస్థల్లో పనిచేస్తున్న శాశ్వత ఉద్యోగులు, పొరుగు సేవల ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, హక్కుల పరిరక్షణకు సమష్టిగా పోరాడుతామని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో కీలక బాధ్యతలు దక్కించుకున్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉపాధ్యాయులకు పలువురు నాయకులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

తిమ్మాపూర్‌ను వెంటనే కరువు మండలంగా ప్రకటించాలి

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి

తిమ్మాపూర్ అక్టోబర్ 29(ప్రజాజ్యోతి):
పంటలు లేక తీవ్రమైన నీటి కరువుతో అల్లాడుతున్న తిమ్మాపూర్ మండలాన్ని ప్రభుత్వం వెంటనే కరువు మండలంగా ప్రకటించినష్టపోయిన రైతాంగాన్ని తక్షణమే ఆదుకోవాలని బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. తిమ్మాపూర్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ మండల బిజెపి శాఖ అధ్యక్షులు చింతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం రోజున ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట హైదరాబాద్ రాజీవ్ రహదారి వద్ద రాస్తారోకోనిర్వహించారు.ఈసందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి, స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాస్తారోకో వల్ల రాజీవ్ రహదారిపై ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం కలగడంతో పోలీసులు జోక్యం చేసుకొని బిజెపి నాయకులను కార్యకర్తలతో రాస్తారోకో విరమింప చేశారు.అనంతరం బిజెపి నేతలు మండల తహసిల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల ప్రకటనపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వం కరువు మండలాల జాబితాను కేవలం మొక్కుబడిగా మాత్రమే ప్రకటించిందన్నారు. కరువు మండలాలను ఎంపిక చేయడానికి ఉపయోగించిన అధికారిక గణాంకాలు సరిగా లేవనీ, జాబితాను చూస్తేనే ఇది ఎంత అశాస్త్రీయంగా తయారుచేశారో అర్థమవుతోందనీ ఘాటుగా వ్యాఖ్యానించారు. తీవ్రమైన లోటు వర్షపాతం నమోదు కావడం, పొలాలన్నీ బీళ్లుగా మారి రైతులు నీటికి తల్లడిల్లుతున్నా ఆ మండలాలను జాబితాలో చేర్చకపోవడం బాధాకరమన్నారు. నియోజకవర్గ ప్రజాప్రతినిధులు రాజకీయ లబ్ధిని, రాజకీయ ప్రయోజనాలను పక్కన పెట్టి, వాస్తవికత ఆధారంగా కరువు ప్రభావిత రైతులకు భరోసా కల్పించే చర్యలు చేపట్టాలనీ, రైతుల సమస్యలపై ప్రభుత్వం స్థానిక ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించకపోతే, బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. తక్షణం తిమ్మాపూర్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.

డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేది బీజేపీ పాలకవర్గమే

బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్, యాదగిరి సునీల్ రావు

కరీంనగర్ టౌన్ అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి): కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో కరీంనగర్ డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేది బీజేపీ పాలకవర్గమే అని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు తెలిపారు. కరీంనగర్ నగరంలో గానీ, రాష్ట్రంలో గానీ భారతీయ జనతా పార్టీ ఎన్నడూ అధికారంలో లేదు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో గానీ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గానీ, తెలంగాణ రాష్ట్రంలో గానీ బీజేపీ ఎప్పుడూ అధికారంలో లేదు. మరి అలాంటప్పుడు కరీంనగర్‌లోని డంప్ యార్డ్‌కు మూలకారణం ఎవరు? ఆ డంప్ యార్డ్‌ను అక్కడ సృష్టించింది ఎవరు? ఈ విధంగా నగరాన్ని దగా చేసింది ఎవరు? అనేది నగర ప్రజలు మొదటగా గమనించాలని యాదగిరి సునీల్ రావు కోరారు. ఒకవైపు కాంగ్రెస్ పార్టీ, మరొకవైపు బీఆర్ఎస్ పార్టీలు ఇక్కడ మున్సిపల్ కార్పొరేషన్‌లో, రాష్ట్రంలో అధికారంలో ఉన్నాయని, మరి ఆనాడు వారు ఎందుకు ఈ సమస్యపై చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ఈ రోజు భారతీయ జనతా పార్టీ పాలకవర్గం ఏర్పడి 8 నెలలు కూడా కాకముందే మిగతా పార్టీల నాయకులు ఏది పడితే అది మాట్లాడటం ఎంతవరకు సమంజసమని మండిపడ్డారు. డంప్ యార్డ్‌ను సృష్టించిందే ఆయా పార్టీల పాలకవర్గాలని, ఈ రోజు ప్రజలు నరకం అనుభవిస్తున్నారంటే, ఇబ్బంది పడుతున్నారంటే దానికి ఆనాడు అధికారంలో ఉన్న పాలకవర్గాలే పూర్తి కారణమని స్పష్టం చేశారు. అయినప్పటికీ, ఒక బాధ్యత కలిగిన పార్టీగా తమ పాలకవర్గం వచ్చి 9 నెలలు కాకపోయినప్పటికీ, ఎంపీ బండి సంజయ్ కుమార్ గారి నాయకత్వంలో ఈ డంప్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని నిశ్చయించుకున్నట్లు తెలిపారు. బండి సంజయ్ ఆదేశాల మేరకు మేయర్, కార్పొరేటర్లు, పాలకవర్గం అంతా కలిసి అన్ని రకాల ప్రయత్నాలు చేశామని వెల్లడించారు.

రూ. 18 కోట్లతో బయో మైనింగ్ -- టెండర్లు పూర్తి

రూ. 18 కోట్ల స్వచ్ఛ భారత్ నిధులతో బయో మైనింగ్ చేపట్టి, డంప్ యార్డ్‌లో ఉన్న చెత్త మొత్తాన్ని క్లియర్ చేయాలనే ఆలోచనతో టెండర్లు పిలిచామని, గత నెల 26వ తారీఖున టెండర్లు కూడా విజయవంతంగా పూర్తయ్యాయని తెలిపారు. మరో 10 రోజుల్లో వర్క్ ఆర్డర్ ఇస్తామని, అక్కడ ఉన్న డంప్ మొత్తాన్ని 9 నెలల నుండి ఏడాది లోపల పూర్తిగా క్లియర్ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించబోతున్నామని, ఇది చాలా గొప్ప కార్యక్రమమని పేర్కొన్నారు.

రూ. 80 కోట్లతో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్

అంతేకాకుండా, తదనంతరం రూ. 80 కోట్ల నిధులతో అధునాతన సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దీని ద్వారా ప్రతిరోజూ వచ్చే చెత్తను రోజూవారీగా ప్రాసెస్ చేసి, భవిష్యత్తులో మళ్లీ డంప్ అనేది లేకుండా చూసి నగర ప్రజలకు ప్రశాంతమైన, పరిశుభ్రమైన, స్వచ్ఛమైన వాతావరణం అందిస్తామన్నారు. బండి సంజయ్ నాయకత్వంలో బీజేపీ పాలకవర్గం ఈ లక్ష్యంతోనే పనిచేస్తోందని స్పష్టం చేశారు.

ధర్నాలు చేసే నైతిక అర్హత ప్రతిపక్షాలకు లేదు

ఈ విషయాలన్నీ తెలుసుకొని కొందరు 'ఆందోళనలు చేస్తాం, ధర్నాలు చేస్తాం' అని హడావుడి చేస్తున్నారని, అలా ఆందోళనలు చేయాలనుకునే వారు ముందుగా తాము అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశారో ఆలోచించుకోవాలని సూచించారు. నాడు ఎలాంటి చర్యలు తీసుకోని వారికి ఈ రోజు ఆందోళనలు చేసే అర్హత గానీ, దీనిపై మాట్లాడే నైతిక అర్హత గానీ ఎంతమాత్రం లేదన్నారు. కేవలం 8 నెలల వ్యవధిలోనే దాదాపు రూ. 100 కోట్లు ఒక్క డంప్ యార్డ్ సమస్య కోసమే కేటాయించి, టెండర్లు కూడా పూర్తిచేసి బయో మైనింగ్ దిశగా ముందుకు వెళ్తున్న తమ పాలకవర్గం పనితీరును నగర ప్రజలు గమనించాలని కోరారు. గతంలో కల్లబొల్లి మాటలు చెప్పి డంప్ యార్డ్ తీసుకొచ్చిన పార్టీలే, ఈ రోజు ముసుగులు వేసుకొని వచ్చి ధర్నాలు చేస్తామని నాటకాలు ఆడుతున్నాయని, ఇన్ని సంవత్సరాలు అధికారంలో ఉండి పట్టించుకోని వారి మాటలను ప్రజలు ఎవ్వరూ నమ్మే పరిస్థితిలో లేరన్నారు. తప్పకుండా బండి సంజయ్ గారి నాయకత్వంలో బీజేపీ పాలకవర్గం కరీంనగర్ డంప్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం తీసుకొచ్చి తీరుతుందని యాదగిరి సునీల్ రావు ధీమా వ్యక్తం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో కార్పొరేటర్స్ వంగల పవన్, కొంపెల్లి రామణ్, బండారి వేణు, బండ రమణారెడ్డి, గాజ శివరాం, మేకల వెంకటేష్, కేఏపిపి చంద్ర, మాసం గణేష్, సోమిడి వేణు, పొన్నం మొండయ్య గౌడ్, గొట్టేముక్కల వెంకటరమణ, కో-ఆప్షన్ సభ్యులు కన్న కృష్ణ, చిగురు రవి, బిజెపి నాయకులు కటకం లోకేష్ కుమార్, బండి ప్రశాంత్, సత్తిరెడ్డి, వెంకటరెడ్డి, పండుగ నాగరాజు, అబ్దుల్ హమీద్, కుంభం అనిల్, అమీర్, అజ్జు, ఖాజా, ఫరూక్, మోతే శ్రీనివాస్ పాల్గొన్నారు...

నేల ఆరోగ్యమే పంట అధిక దిగుబడికి ఆధారం

మంథని సహాయ వ్యవసాయ సంచాలకురాలు అంజని

రామగిరి, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి) : నేల సారాన్ని కాపాడుకుంటూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలనిమంథని సహాయ వ్యవసాయ సంచాలకురాలు అంజని రైతులకు సూచించారు. గురువారం ఆదివారం పేట రైతు వేదికలో 'ఖేతీ బచావో అభియాన్'లో భాగంగా నేల సంరక్షణ, సేంద్రియ వ్యవసాయం, ప్రత్యామ్నాయ పంటల సాగుపై మండల వ్యవసాయాధికారి శ్రీకాంత్ అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంథని సహాయ వ్యవసాయ సంచాలకురాలు అంజని మాట్లాడుతూ.. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ ఎరువులకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు. దీనివల్ల నేలలో సేంద్రియ కర్బనం పెరిగి భూసారం మెరుగుపడటంతోపాటు అధిక దిగుబడులు సాధించే అవకాశం ఉంటుందని తెలిపారు. సేంద్రియ వ్యవసాయం ద్వారా ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఉత్పత్తి చేయవచ్చని పేర్కొన్నారు. మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావంతో భూగర్భ జలాల లభ్యత తగ్గే అవకాశం ఉన్నందున రైతులు నీటి వినియోగాన్ని దృష్టిలో ఉంచుకుని పంటల ఎంపిక చేసుకోవాలని సూచించారు. పెసలు, నువ్వులు, మినుములు, కుసుమ వంటి ఆరుతడి పంటలను సాగు చేయడం ద్వారా నీటి కొరతను అధిగమించవచ్చని వివరించారు. రైతులు సంఘటితమై రైతు ఉత్పత్తిదారుల సంఘాలను (ఎఫ్‌పీవో) ఏర్పాటు చేసుకోవడం ద్వారా ప్రభుత్వ పథకాల కింద రూ. 20 లక్షల వరకు సబ్సిడీ పొందే అవకాశం ఉందని తెలిపారు. పుట్టగొడుగుల పెంపకంపై రైతులకు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త నవ్య అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆదివారం పేట సర్పంచ్ ఇల్లందుల సంజీవ్, ఏఈఓలు రమేష్, అరవింద్, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

నీటి బొట్టును ఒడిసిపడితేనే.. భవిష్యత్తుకు భరోసా!

- ఎల్‌నినో ప్రభావంతో పొంచి ఉన్న జలగండం..
- నీటి వృథాను అరికట్టాల్సిన బాధ్యత అందరిదీ
- నీటి పొదుపుపై ఇప్పటి నుంచే దృష్టి సారించాలి..
- తాగునీటి వినియోగంలో నియంత్రణ పాటించాలి



కొనరావుపేట,అక్టోబర్.29(ప్రజాజ్యోతి):
నీరు జీవకోటికి ఆధారం. నీరు లేనిదే మనిషి మనుగడ సాధ్యం కాదు. అలాంటి అమూల్యమైన నీటి వనరులను నిర్లక్ష్యంగా వినియోగిస్తూ వృథా చేయడం భవిష్యత్తులో తీవ్ర నీటి కొరతకు దారితీసే ప్రమాదం ఉంది. ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతంలో మార్పులు, ఉష్ణోగ్రతల పెరుగుదల వంటి పరిణామాలు చోటుచేసుకునే అవకాశాల నేపథ్యంలో నీటి వనరుల పరిరక్షణపై ఇప్పటి నుంచే ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఏర్పడింది. భవిష్యత్తులో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించడంతో పాటు, అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకోవడం అత్యంత కీలకంగా మారింది. నీటి వృథాను అరికట్టడం ప్రభుత్వ శాఖల బాధ్యత మాత్రమే కాదు.. ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత కూడా. ఇంటి అవసరాల నుంచి వాణిజ్య కార్యకలాపాల వరకు ప్రతి చోటా నీటి వినియోగాన్ని సమీక్షించుకోవాలి. అవసరానికి మించి నీటిని వినియోగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. నీటి కొరత ఏర్పడిన తర్వాత ప్రత్యామ్నాయాల కోసం వెతకడం కంటే, ముందుగానే నీటిని పొదుపు చేసే అలవాట్లను అలవర్చుకోవడం ద్వారా భవిష్యత్తులో ఎదురయ్యే ఇబ్బందులను తగ్గించుకోవచ్చు.

వాణిజ్య అవసరాల్లో నీటి వినియోగంపై సమీక్ష అవసరం

వాహనాల శుభ్రత, భవన నిర్మాణాలు, హోటళ్లు, రెస్టారెంట్లు, వాటర్ ప్లాంట్లు తదితర వాణిజ్య కార్యకలాపాల్లో నీటి వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ఆయా రంగాల్లో ఎంత నీరు వినియోగిస్తున్నారు? ఎంత మేర వృథా అవుతోంది? నీటిని తిరిగి వినియోగించుకునే అవకాశాలు ఏమున్నాయి? పొదుపు కోసం ఎలాంటి చర్యలు చేపట్టవచ్చు? అనే అంశాలను సంబంధిత అధికారులు పరిశీలించాలి. అవసరమైన చోట నీటి వినియోగాన్ని నియంత్రించే చర్యలు చేపట్టాలి. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నీటి సరఫరా వ్యవస్థలోనూ వృథాను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలి. పైపులైన్లలో లీకేజీలు, నిర్లక్ష్యంగా నీటిని వదిలేయడం, అవసరానికి మించి వినియోగించడం వంటి సమస్యలను గుర్తించి పరిష్కరించాలి. నీటి సరఫరా వ్యవస్థలో ఎక్కడెక్కడ నష్టం జరుగుతోందో గుర్తించి, వాటిని సరిదిద్దడం ద్వారా అందుబాటులో ఉన్న నీటిని మరింత సమర్థవంతంగా వినియోగించుకోవచ్చు.

తాగునీటి వినియోగంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

తాగునీరు ప్రతి ఒక్కరికీ అత్యవసరమైన వనరు. అందువల్ల తాగునీటిని ఇతర అవసరాలకు అనవసరంగా వినియోగించకుండా జాగ్రత్త పడాలి. ఇంట్లో కుళాయిలను అవసరం లేనప్పుడు మూసివేయడం, నీటి లీకేజీలను వెంటనే సరిచేయడం, అవసరమైన మేరకే నీటిని వినియోగించడం వంటి చిన్నచిన్న చర్యలు కూడా నీటి పొదుపునకు దోహదపడతాయి. వ్యక్తిగత స్థాయిలో తీసుకునే జాగ్రత్తలు సమాజ స్థాయిలో పెద్ద మార్పుకు కారణమవుతాయి. నీటిని పొదుపు చేయడం అంటే దాని వినియోగాన్ని పూర్తిగా నిలిపివేయడం కాదు. అవసరాలకు అనుగుణంగా వినియోగిస్తూ, అనవసర వృథాను అరికట్టడం, సాధ్యమైన చోట ప్రత్యామ్నాయ మార్గాలను అనుసరించడం ప్రధాన లక్ష్యంగా ఉండాలి. వర్షపు నీటిని ఒడిసిపట్టడం, ఇంకుడు గుంతల ద్వారా భూగర్భ జలాలను పెంపొందించడం, వినియోగించిన నీటిని తగిన విధంగా శుద్ధి చేసి తిరిగి ఉపయోగించడం వంటి చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలి.

నీటి సంరక్షణకు సమష్టి కృషి అవసరం

నీటి వనరుల పరిరక్షణ, భూగర్భ జలాల సంరక్షణ, అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవడంపై కేంద్ర జల సంఘం, కేంద్ర భూగర్భ జల సంస్థ పలు మార్గదర్శకాలను సూచించాయి. ఈ మార్గదర్శకాలకు అనుగుణంగా సంబంధిత శాఖలు కార్యాచరణ రూపొందించడంతో పాటు, ప్రజల్లో నీటి పొదుపుపై అవగాహన కల్పించాలి. గ్రామాలు, పట్టణాల్లో నీటి వృథాను గుర్తించి అరికట్టేందుకు ప్రజల భాగస్వామ్యంతో చర్యలు చేపట్టాలి. వాతావరణ పరిస్థితులు ఎలా ఉన్నా నీటి సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వడం తప్పనిసరి. నీటి వనరులను కాపాడుకోవడం, భూగర్భ జలాలను పెంపొందించడం, తాగునీటిని పొదుపుగా వినియోగించడం ద్వారా భవిష్యత్తు తరాలకు నీటి భద్రత కల్పించవచ్చు. ప్రతి నీటి బొట్టును విలువైనదిగా భావించి, వృథాను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేసినప్పుడే నీటి కొరతను సమర్థవంతంగా ఎదుర్కొనే అవకాశం ఉంటుంది.

నీటిని కాపాడుకుందాం.. నీటి వృథాను అరికడదాం..

భవిష్యత్తు తరాలకు జలవనరులను అందిద్దాం!

మద్దతుధరకే ధాన్యం విక్రయించాలి

సింగిల్ విండోచైర్మన్ వకుళాభరణం శ్రీనివాస్

వేములవాడ అక్టోబర్ 29:ప్రజాజ్యోతి: వేములవాడ సింగిల్ విండో ఆధ్వర్యంలో నమిలిగుండుపల్లి గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఫ్యాక్స్ చైర్మన్ వకుళాభరణం శ్రీనివాస్ స్థానిక సర్పంచ్ సతీష్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రైతులు తాము కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రైవేటు వ్యాపారులు, దళారులకు తక్కువ ధరకు విక్రయించి నష్టపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని కోరారు. ప్రారంభంలో ప్రైవేట్ వ్యాపారులు ఎక్కువ ధరలకు కొనుగోలు చేస్తున్నట్లు నమ్మించి, ఆ తర్వాత సిండికేట్‌గా మారి ధరలు తగ్గించి రైతులను మోసం చేసే అవకాశం ఉందని , అలాంటి వ్యాపారుల మాయమాటలను నమ్మవద్దని చైర్మన్, సర్పంచ్ సతీష్ రెడ్డి హెచ్చరించారు. వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు రైతుల సంక్షేమమే లక్ష్యంగా గ్రామీణ ప్రాంతాల్లో యుద్ధప్రాతిపదికన కొనుగోలు కేంద్రాలను అందుబాటులోకి తీసుకువస్తున్నామని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఏరోజుకారోజు సొసైటీ ద్వారా మిల్లులకు వేగంగా తరలించేలా చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. పాలకవర్గ సభ్యులు, అధికారులు కేవలం కార్యాలయాలకే పరిమితం కాకుండా నేరుగా కల్లాల వద్దకే వచ్చి రైతులకు అందుబాటులో ఉంటారని శ్రీనివాస్ స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి సమస్యలు, ఇబ్బందులు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఎల్ నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు ముందస్తుగా అప్రమత్తంగా ఉండాలని, నీటి వసతిపై స్పష్టమైన భరోసా ఉన్నవారు మాత్రమే వరి సాగు చేయాలని సూచించారు. మిగిలిన రైతులు ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపాలని, వారి కోసం వ్యవసాయ విస్తరణాధికారుల ద్వారా ప్రభుత్వం సబ్సిడీపై విత్తనాలు అందిస్తోందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రైతులకు మేలు చేసేందుకే వాస్తవాలు వివరిస్తున్నామని, ప్రతిపక్షాలు చేసే రాజకీయ విమర్శలను రైతులు పట్టించుకోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, ఆత్మ కమిటీ చైర్మన్ ముకుంద రెడ్డి, సర్పంచ్ సతీష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోయినేని కరుణాకర్, సొసైటీ డైరెక్టర్లు, స్థానిక నాయకులు, గ్రామస్తులు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ అభివృద్ధికి 3.94 కోట్లు మంజూరు

- **హర్షం వ్యక్తం చేసిన చైర్మన్ రొండి రాజు, డైరెక్టర్స్**
- **ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చొరవతోనే నిధుల విడుదల: వేములవాడ ఏఎంసీ చైర్మన్**

వేములవాడ అక్టోబర్,29(ప్రజాజ్యోతి : వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం రూ 3.94 కోట్లు (రూ3,94,40,000) మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు హర్షం వ్యక్తం చేశారు. గురువారం మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవ, కృషితోనే ఈ నిధులు మంజూరయ్యాయని తెలిపారు. వేములవాడ రూరల్ మండలం మల్లిపల్లి గ్రామంలో మార్కెట్ యార్డ్ ఏర్పాటుకు స్థలం అవసరమని తెలపగానే, ఎమ్మెల్యే సూచనతో జిల్లా కలెక్టర్ స్పందించి 12 ఎకరాల భూమిని కేటాయించారని చెప్పారు. ఆ స్థలంలో ఏఎంసీ భవనం, కార్యదర్శి భవనం, నూతన మార్కెట్ యార్డ్ నిర్మాణానికి సంబంధించి దాదాపు రూ.7 కోట్లతో రూపొందించిన ప్రతిపాదనలను ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ద్వారా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరియు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి సమర్పించగా, ప్రభుత్వం రూ.3.94 కోట్లను విడుదల చేసిందని వివరించారు. మంజూరైన ఈ నిధులతో మల్లిపల్లి నూతన మార్కెట్ యార్డ్‌తో పాటు వేములవాడ యార్డ్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు మొత్తం 11 రకాల అభివృద్ధి పనులకు ప్రభుత్వం పరిపాలనా అనుమతులు ఇచ్చిందని చైర్మన్ తెలిపారు. మల్లిపల్లి మార్కెట్ యార్డ్‌లో జంగిల్ క్లియరెన్స్, మైదానం సమం చేయడం, చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణం, ఆర్ఓ ప్లాంట్ ద్వారా తాగునీటి సరఫరా, పురుషులు మహిళలకు శౌచాలయాలు, ఆర్ అండ్ బి రోడ్డు నుండి అప్రోచ్ రోడ్డు, విద్యుదీకరణ పనులు మరియు హైమాస్ట్ లైట్ల ఏర్పాటు చేపడుతున్నట్లు వెల్లడించారు. దీనితో పాటు వేములవాడ మార్కెట్ యార్డ్‌లోని కవర్డ్ షెడ్‌ను 20 నూతన వ్యాపార గదులుగా మార్చే పనులు కూడా పూర్తి చేయనున్నట్లు పేర్కొన్నారు. రైతులు పండించిన పంటను విక్రయించుకోవడానికి మార్కెట్ యార్డ్‌లో అన్ని రకాల సౌకర్యాలు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని, ఈ పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువస్తామని స్పష్టం చేశారు. వేములవాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో మోడల్‌గా తీర్చిదిద్దడమే ధ్యేయంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో దాదాపు రూ.1,000 కోట్ల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయని రొండి రాజు కొనియాడారు. దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం సమగ్ర అభివృద్ధికి రూ.250 కోట్లు, ఆలయానికి చేరుకునే 80 ఫీట్ల విస్తరణ రోడ్డు నిర్మాణానికి రూ.46 కోట్లు వెచ్చించి అభివృద్ధి పనులు వేగవంతం చేస్తున్నామని వెల్లడించారు. రైతాంగ సంక్షేమం, మార్కెట్ కమిటీ అభివృద్ధికి నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, శ్రమించిన ప్రభుత్వ విప్ వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ లకు మార్కెట్ కమిటీ పాలకవర్గం, డైరెక్టర్లు మరియు నియోజకవర్గ రైతుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి సరోజ, డైరెక్టర్లు ద్రైత కుమార్, ఖమ్మం గణేష్, గుర్రం విద్యాసాగర్, మ్యాక స్రవంతి హరి నందన్ రెడ్డి, కత్తి కనకయ్య, వస్తాద్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు..

ధర్మారంలో కిరాణా దుకాణం హోటళ్లలో ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆకస్మిక తనిఖీలు

కల్తీ అనుమానంతో ఆహార పదార్థాల నమూనాల సేకరణ

ధర్మారం, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి న్యూస్): పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలో జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి తుమ్మల అరవింద్ రెడ్డి గురువారం కిరాణా దుకాణం, రెస్టారెంట్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆహార పదార్థాల కల్తీ జరుగుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు ఆయన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఓ కిరాణా దుకాణంలో విక్రయిస్తున్న పలు ఆహార ధాన్యాలు, వంట నూనెలను పరిశీలించారు. అనుమానం కలిగిన పదార్థాల నమూనాలను సేకరించారు. అనంతరం ఓ రెస్టారెంట్‌లో వండిన ఆహార పదార్థాలు, వంటకు వినియోగిస్తున్న నూనెల నాణ్యతను పరిశీలించి, వాటి నమూనాలను సైతం సేకరించారు.

హైదరాబాద్ ల్యాబ్‌కు నమూనాలు

కిరాణా దుకాణం, హోటల్‌లో సేకరించిన ఆహార పదార్థాల నమూనాలను పరీక్షల నిమిత్తం హైదరాబాద్‌లోని ఫుడ్ సేఫ్టీ ల్యాబ్‌కు పంపించినట్లు జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి తుమ్మల అరవింద్ రెడ్డి తెలిపారు. పరీక్షల్లో ఆహార పదార్థాలు కల్తీ చేసినట్లు నిర్ధారణ అయితే సంబంధిత కిరాణా దుకాణ యజమాని, హోటల్ నిర్వాహకుడిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.అదేవిధంగా ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఫ్రీయాూ×) లైసెన్స్ లేకపోవడంతో సంబంధిత కిరాణా దుకాణ యజమాని, హోటల్ నిర్వాహకుడికి నోటీసులు జారీ చేసినట్లు ఆయన వెల్లడించారు. ఆహార పదార్థాల నాణ్యత విషయంలో వ్యాపారులు నిర్లక్ష్యం వహించకుండా నిబంధనలు పాటించాలని సూచించారు.

రంగపేటలో నూతన వస్త్రాలంకరణ

వేడుకకు హాజరైన ఎమ్మెల్యే కవ్వంపల్లి

తిమ్మాపూర్ అక్టోబర్ 29(ప్రజాజ్యోతి): కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండల పరిధిలోని రంగపేట గ్రామంలో నూతన వస్త్రాలంకరణ వేడుక గురువారం జరిగింది. గ్రామానికి చెందిన కొమ్ము అంజలి చంద్రయ్య దంపతుల కుమార్తె లాస్య నూతన వస్త్రాలంకరణ వేడుకకు మానకొండూర్ శాసనసభ్యులు, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన బాలిక లాస్యను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సయ్య, మానకొండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెవెల్లి రాజలింగం, వైస్ చైర్మన్ రెమిడి శ్రీనివాస్ రెడ్డి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, రంగపేట గ్రామ సర్పంచ్ కొత్త రాంరెడ్డి, ఉపసర్పంచ్ వేల్పుల కొమురయ్య యాదవ్, మద్దికుంట గ్రామ సర్పంచ్ బుర్ర శ్రీధర్, సహకార సంఘం డైరెక్టర్ గోపు శ్రీనివాస్ రెడ్డి, మాజీ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, గుడాల మహేందర్ గౌడ్, గుడాల శ్రీనివాస్ గౌడ్, కంకణాల రవీందర్, నాగుల సంపత్ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ భవనం ప్రారంభం

చిన్నారులకు అక్షరాభ్యాసం చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

తిమ్మాపూర్ అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి):
ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్‌లో ఉపాధి హామీ, ఐసీడీఎస్, జడ్పీ నిధులు రూ.12 లక్షలతో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ కేంద్ర భవనాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించడంతో పాటు గర్భిణులకు ఏర్పాటు చేసిన శ్రీమంతం కార్యక్రమంలో పాల్గొని వారిని ఆశీర్వదించారు. గర్భిణులకు పండ్లు, వస్త్రాలు, మందులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గర్భిణులకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహారం ఎంతో ప్రయోజనకరమని తెలిపారు. గర్భిణులు పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవడం వల్ల తల్లుల ఆరోగ్యంతో పాటు పుట్టబోయే

శిశువుల ఎదుగుదలకు దోహద పడుతుందన్నారు. చిన్నారులకు పౌష్టికాహారం అందించడం వారి శారీరక, మానసిక ఎదుగుదలకు ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. తల్లులు, పిల్లల ఆరోగ్యం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. మహాత్మానగర్‌లో ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి అనువైన స్థలాన్ని స్థానిక సర్పంచ్, సంబంధిత అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. గ్రామంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహాత్మానగర్ సర్పంచ్ పొన్నాల సంపత్, జిల్లా మహిళా సంక్షేమాధికారి దేవసాని సరస్వతి, తహసీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి, సీడీపీవో శ్రీలత, ఏసీడీపీవో సాయి గీత,మండల వైద్యాధికారి డాక్టర్ రామారావు,ఏఎన్ఎం కవితారాణి, వైద్య సిబ్బంది నిర్మల, సుజాత, కె.అంజలి, అంగన్వాడి టీచర్లు పద్మ, కవిత, అంబికా, ఉ ప సర్పంచ్ కేతిరెడ్డి ఎల్లారెడ్డి, ప్యాక్స్ చైర్మన్లు గోపు తిరుపతిరెడ్డి, మోరపల్లి రమణారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, పార్టీ నాయకులు కుంట రాజేందర్ రెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, పోలు రాము,రమేశ్, బుధారపు శ్రీనివాస్, కొత్త తిరుపతిరెడ్డి, మామిడి అనిల్ కుమార్,గోపు మల్లారెడ్డి, కిరణ్ గౌడ్, అయితం వెంకన్న,గంగరాజం, కనకమల్లు, స్పందన, రాజేందర్ ,ఎల్ల అర్జున అంజిరెడ్డి, బోయిని వెంకటేశం, పొన్నాల లాస్య, తిరుపతి, గూడ కమలాకర్,సరిత ప్రసాద్,అనిల్ కుమార్, పోతుగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పొగాకు రహిత యువతే లక్ష్యం

పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ఉప్పులేటి సుస్మిత

ధర్మారం, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి న్యూస్):
పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సుస్మిత విద్యార్థులు సిగరెట్లు, పొగాకు ఉ త్పత్తులకు దూరంగా ఉండాలని నంది మేడారం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సుస్మిత ఉప్పులేటి సూచించారు. టొబాకో ఫ్రీ యూత్ క్యాంపెయిన్ (టీఎఫ్‌వైసీ 4.0)లో భాగంగా గురువారం ధర్మారం జెడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులకు పొగాకు వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. పొగాకు వల్ల క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులు తదితర అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని వివరించారు. పాఠశాలలకు 100 మీటర్ల పరిధిలో పొగాకు ఉత్పత్తుల విక్రయాలు నిషేధమని, నిబంధనలు ఉ ల్లంఘిస్తే కోట్పా--2003 చట్టం ప్రకారం చర్యలు ఉంటాయని తెలిపారు. అక్టోబర్ 28 నుంచి 60 రోజుల పాటు గ్రామాలు, పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులతో పొగాకుకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో హెచ్ఈవో నరసింహారెడ్డి, హెల్త్ అసిస్టెంట్ దామోదర్ రెడ్డి, ఆశా కార్యకర్త రూప, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలలో వైద్య సేవలు

- జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి
- డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఏంజెలా ఆల్ఫ్రెడ్
- గంభీరావుపేటలో ప్రైవేట్ ఆసుపత్రుల తనిఖీ

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి):
రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏంజెలా ఆల్ఫ్రెడ్ గురువారం పోతుగల్, లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి, అక్కడ నిర్వహిస్తున్న వైద్య సేవలను, వివిధ రిజిస్టర్లు, రికార్డులను తనిఖీ చేశారు. వైద్య సిబ్బంది నిర్వహిస్తున్న విధులను, జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరును సమీక్షించి, పలు సూచనలు చేశారు.

ఎల్‌సీడీసీ సర్వే నాణ్యతతో నిర్వహించాలి

జిల్లాలో కొనసాగుతున్న ఎల్‌సీడీసీ (లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్) సర్వేను నాణ్యతా ప్రమాణాలతో నిర్వహించాలని, ఇంటింటి సర్వే ద్వారా కుష్ఠు వ్యాధి అనుమానితులను గుర్తించి, నిర్ధారణ పరీక్షలు, అవసరమైన చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. సర్వే వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేసి, లక్ష్యాలను నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు.

మాతా శిశు ఆరోగ్య సేవలకు ప్రాధాన్యత ఇవ్వాలి

గర్భిణీలను ముందుగానే నమోదు చేసి, వారికి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించాలని, ఐఎఫ్ఏ (ఐరన్ ఫోలిక్ యాసిడ్) మాత్రలను క్రమం తప్పకుండా అందించి, వాటి వినియోగంపై అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్యను పెంచి, సంస్థాగత ప్రసవాలను ప్రోత్సహించాలని సూచించారు. తల్లి, శిశు ఆరోగ్య సేవల్లో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు.చిన్నారులకు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం టీకాలు అందించాలని, రొటీన్ ఇమ్యునైజేషన్‌లో 100 శాతం లక్ష్యాలను సాధించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. టీకాలు పొందని పిల్లలను గుర్తించి, వారికి టీకాలు అందించేలా ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.టీబీ వ్యాధి అనుమానితులను ముందుగానే గుర్తించి, అవసరమైన పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. టీబీ నిర్ధారణ అయిన ప్రతి రోగికి వెంటనే చికిత్స ప్రారంభించి, చికిత్స పూర్తయ్యే వరకు క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని సూచించారు. చికిత్స మధ్యలో ఆపకుండా రోగులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నియంత్రణకు ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, దోమల లార్వా వృద్ధి చెందకుండా యాంటీ లార్వల్ చర్యలు చేపట్టాలని, ప్రజలకు వ్యాధుల నివారణపై అవగాహన కల్పించాలని తెలిపారు. అసంక్రమిత వ్యాధులైన మధుమేహం, రక్తపోటు తదితర వ్యాధుల గుర్తింపునకు ఎన్‌సీడీ స్క్రీనింగ్‌ను నిరంతరం నిర్వహించాలని ఆదేశించారు. స్క్రీనింగ్‌లో వ్యాధులు గుర్తించిన వారికి అవసరమైన చికిత్స ప్రారంభించి, క్రమం తప్పకుండా ఫాలోఅప్ చేయాలని సూచించారు. రోగుల వివరాలను రికార్డుల్లో మరియు ఆన్‌లైన్‌లో సక్రమంగా నమోదు చేయాలని తెలిపారు. అనంతరం గంభీరావుపేటలోని ఆదిత్య, ఎస్ఆర్ ప్రైవేట్ ఆసుపత్రులను డీఎంహెచ్‌ఓ తనిఖీ చేశారు. ఆసుపత్రుల్లో అందిస్తున్న వైద్య సేవలు, రికార్డుల నిర్వహణ, అనుమతులు, సంబంధిత నిబంధనల అమలును పరిశీలించారు. క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం సంబంధిత నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు గుర్తిస్తే, నిబంధనల ప్రకారం బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య సంస్థలు ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు, చట్టపరమైన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఏంజెలా ఆల్ఫ్రెడ్ స్పష్టం చేశారు. ఇట్టి కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ హాఫీజ, డాక్టర్ గీతాంజలి, మహేష్ గౌడ్ వైద్య సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు

గోదావరి పుష్కరాలతో మంత్రపురికి పూర్వ వైభవం

- మంథని ఆధ్యాత్మిక, పర్యాటక అభివృద్ధికి బాటలు
- పుష్కర ఘాట్‌కు రూ.23 కోట్లు.. గౌతమేశ్వర ఆలయానికి రూ.10 కోట్లు
- కాశీ తరహాలో గోదావరికి నిత్యం సప్త హారతులు

గోదావరి పుష్కర ఘాట్ మంథని

రామగిరి, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి) : చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాశస్త్యం కలిగిన మంత్రపురికి పూర్వ వైభవం తీసుకొచ్చి, పర్యాటకంగా మరింత అభివృద్ధి దిశగా ప్రణాళికలు రూపుదిద్దుకుంటున్నాయి. 2027లో జరగనున్న గోదావరి పుష్కరాలను మంథని అభివృద్ధికి ఒక అవకాశంగా మలుచుకుంటూ, పుష్కర ఘాట్ విస్తరణ నుంచి ఆలయ పునర్నిర్మాణం వరకు పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రణాళికలు సిద్ధమయ్యాయి. పుష్కరాలకు వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతోపాటు, మంథని ఆధ్యాత్మిక ప్రాధాన్యాన్ని మరింత పెంచేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది.

పుష్కర ఘాట్ అభివృద్ధికి రూ.23 కోట్లు

2027 గోదావరి పుష్కరాల నేపథ్యంలో మంథని పుష్కర ఘాట్ పునర్నిర్మాణం, విస్తరణకు ప్రభుత్వం రూ.23 కోట్లు కేటాయించింది. పుష్కరాలకు వచ్చే భక్తుల అవసరాలకు అనుగుణంగా ఘాట్‌ను అభివృద్ధి చేసి, సౌకర్యాలను మెరుగుపరచనున్నారు. ఈ పనులు పూర్తయితే పుష్కరాల సమయంలో భక్తులకు మరింత అనుకూలమైన వసతులు అందుబాటులోకి రానున్నాయి. ఘాట్ పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియ, కాంట్రాక్టర్ ఎంపిక పూర్తికాగా, త్వరలోనే పనులు ప్రారంభించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

గౌతమేశ్వర ఆలయానికి కొత్త రూపు :

మంథని గోదావరి పుష్కరాల ఆధ్యాత్మిక గుర్తింపులో కీలకమైన గౌతమేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి రూ.10 కోట్లు కేటాయించారు. ఆగమ శాస్త్ర నిబంధనలకు అనుగుణంగా ఆలయ పునర్నిర్మాణ పనులు చేపట్టనున్నారు. ఆలయ అభివృద్ధి, గోదావరి పుష్కర ఘాట్ విస్తరణ ఒకేసారి ముందుకు సాగితే మంథని ఆధ్యాత్మిక ప్రాశస్త్యం మరింత పెరుగుతుందని భావిస్తున్నారు. భక్తులు, పర్యాటకులు మంథనిని సందర్శించేలా అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఈ కార్యక్రమాలు దోహదపడనున్నాయి.

కాశీ తరహాలో గోదావరికి సప్త హారతులు :

మంథని గోదావరి తీరానికి ప్రత్యేక ఆధ్యాత్మిక ఆకర్షణ తీసుకొచ్చేలా కాశీ తరహాలో ప్రతిరోజూ సాయంత్రం గోదావరికి సప్త హారతులు నిర్వహించే ప్రణాళికను రూపొందిస్తున్నారు. ఈ కార్యక్రమం అమలులోకి వస్తే స్థానిక ప్రజలతోపాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు, పర్యాటకులను ఆకర్షించే అవకాశం ఉంది. గోదావరి తీరం ఆధ్యాత్మిక కార్యక్రమాలకు కేంద్రంగా మారడంతోపాటు, మంథని పర్యాటక రంగానికి కూడా కొత్త ఊతం లభించనుంది.

ఓదెల, రామగుండంలోనూ పుష్కర ఘాట్లు :

పుష్కరాల ఏర్పాట్లను మంథనికే పరిమితం చేయకుండా, ఓదెల, రామగుండం ప్రాంతాల్లోనూ చిన్న పుష్కర ఘాట్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. పుష్కరాలకు వచ్చే భక్తులకు విస్తృతంగా సౌకర్యాలు కల్పించడమే ఈ ప్రణాళిక లక్ష్యం. మరోవైపు, మంథనిలో చేపట్టే ప్రధాన పనులను వచ్చే ఏడాది మార్చి చివరి నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

పనులపై ఉన్నతాధికారుల సమీక్ష :

పుష్కర ఏర్పాట్ల పురోగతిని పరిశీలించేందుకు దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యార్, దేవాదాయ శాఖ డైరెక్టర్ హనుమంతరావు, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గురువారం మంథని గోదావరి పుష్కర ఘాట్‌ను సందర్శించారు. ప్రతిపాదిత అభివృద్ధి పనులు, ఏర్పాట్లపై అధికారులతో చర్చించి వివరాలు తెలుసుకున్నారు. నిర్ణీత గడువులోగా పనులు పూర్తయ్యేలా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని సూచించారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీరాములు, ఆర్డీవో సురేశ్ తదితరులు ఈ పరిశీలనలో పాల్గొన్నారు.

మంత్రి శ్రీధర్ బాబు కృషితో ఆధ్యాత్మిక కేంద్రంగా మంత్రపురి :

మంథని ఎమ్మెల్యేగా, రాష్ట్ర మంత్రిగా దుద్దిళ్ల శ్రీధర్ బాబు నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్న నేపథ్యంలో గోదావరి పుష్కరాల ఏర్పాట్లు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. పుష్కరాల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్ల కోసం ఆయన నేతృత్వంలోని క్యాబినెట్ సబ్‌కమిటీ పర్యవేక్షణ కొనసాగుతోంది. ఘాట్ అభివృద్ధి, ఆలయ పునర్నిర్మాణం, సప్త హారతుల నిర్వహణ వంటి కార్యక్రమాలు కార్యరూపం దాల్చితే మంథని ఆధ్యాత్మిక వైభవం మరింత వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. పుష్కరాలను విజయవంతంగా నిర్వహించడంతోపాటు, ఈ సందర్భంగా కల్పించే మౌలిక సదుపాయాలు భవిష్యత్తులోనూ ప్రజలకు, భక్తులకు ఉపయోగపడేలా అభివృద్ధి చేయడం కీలకం కానుంది.

ఇందిరమ్మ ఇండ్లపై వస్తున్న ఆరోపణలు అవాస్తవం..

రామడుగు మండల అధ్యక్షులు హరీష్

రామడుగు, అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి) : రాముడు మండలంలో ఇందిరమ్మ విండ్ల విషయంలో అక్రమాలు జరుగుతున్నాయని కొందరు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జవ్వాజి హరీష్ గురువారం ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియ ఇందిరమ్మ యాప్, గ్రామసభ తీర్మానం, ప్రభుత్వం నిబంధనల ప్రకారమే జరుగుతూ వస్తుందని ఎవరి హస్తం ఉండదని ఖరాఖండిగా తెలిపారు. అర్హులైన ప్రతి నిరుపేదలకు ఇల్లు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఇట్టి ఇండ్ల విషయంలో ఎవరి వద్ద నయా పైసా కూడా వసూలు చేయలేదని ఇవి పూర్తిగా అవాస్తవమని అన్నారు.

పోలీస్ విధులపై విద్యార్థులకు అవగాహన

రామగిరి, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి) : పోలీసుల విధులు, శాంతిభద్రతల పరిరక్షణలో వారి పాత్రపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు రామగిరి పోలీస్ స్టేషన్‌లో గురువారం ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఎస్సై తాడవేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోలీస్ స్టేషన్‌లోని రిసెప్షన్ డెస్క్, మహిళా హెల్ప్ డెస్క్, కేసుల నమోదు ప్రక్రియ, లాకప్ గదుల నిర్వహణ తదితర అంశాలను వివరించారు. ప్రజల రక్షణ, నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు చేపట్టే చర్యలను తెలియజేశారు. మహిళలు, బాలబాలికల భద్రతకు మహిళా హెల్ప్ డెస్క్ అందించే సేవలను వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112, సైబర్ నేరాల బారిన పడినప్పుడు 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని విద్యార్థులకు సూచించారు. దేశ రక్షణ, ప్రజల భద్రత కోసం ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల సేవలను స్మరించుకుంటూ, చిన్నతనం నుంచే చట్టాల పట్ల గౌరవం, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత అలవర్చుకోవాలని ఎస్సై శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా పోలీసు వ్యవస్థపై విద్యార్థులకు అవగాహన పెరగడంతోపాటు పోలీసుల పట్ల నమ్మకం, గౌరవం మరింత బలపడతాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్ఐ స్వామి, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు..

పోలీసుల తీరుపై న్యాయవాదుల ఆగ్రహం

- విధులు బహిష్కరించిన పెద్దపల్లి బార్ అసోసియేషన్ సభ్యులు
- ముగ్గురు కానిస్టేబుళ్లపై చర్యలు తీసుకోవాలని డీసీపీకి ఫిర్యాదు

సుల్తానాబాద్: అక్టోబర్ 29(ప్రజా జ్యోతి) : కోర్టు ప్రాంగణంలో న్యాయవాదుల పట్ల దురుసుగా ప్రవర్తించారని ఆరోపిస్తూ జూలపల్లి పోలీస్ స్టేషన్‌కు చెందిన ముగ్గురు కానిస్టేబుళ్లపై చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి బార్ అసోసియేషన్ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు పలువురు న్యాయవాదులు పెద్దపల్లి డీసీపీ రామ్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఘటనకు నిరసనగా గురువారం న్యాయవాదులు విధులు బహిష్కరించారు. ఈ నెల 28న రాత్రి సుమారు 10.30 గంటల సమయంలో సుల్తానాబాద్ కోర్టు ప్రాంగణంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు న్యాయవాదులు తెలిపారు. పెద్దపల్లి బార్ అసోసియేషన్ సభ్యులు మామిడిపల్లి శరత్‌కుమార్, తాని నరేష్ తమ క్లయింట్లను న్యాయమూర్తి ఎదుట హాజరుపరుస్తున్న విషయం తెలుసుకుని కోర్టు వద్దకు వెళ్లారు. ఈ క్రమంలో జూలపల్లి పోలీస్ స్టేషన్‌కు చెందిన ముగ్గురు కానిస్టేబుళ్లు నిందితుడి సంతకం తీసుకునేందుకు అనుమతించకుండా అడ్డుకోవడంతోపాటు దురుసుగా ప్రవర్తించారని ఆరోపించారు. అడ్వకేట్ అయితే ఏంటయ్యా బాబూ' అంటూ తమను సంబోధించారని, యూనిఫాం గురించి ప్రశ్నించినప్పుడు 'యూనిఫాం పవర్ చూపిస్తా' అంటూ వ్యంగ్యంగా మాట్లాడారని న్యాయవాదులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ.. న్యాయవాదులు తమ విధులను నిర్వర్తిస్తున్న సమయంలో పోలీసులు గౌరవప్రదంగా వ్యవహరించాలని అన్నారు. కోర్టు ప్రాంగణంలో న్యాయవాదుల పట్ల దురుసుగా ప్రవర్తించడం సరికాదని, ఇలాంటి ఘటనలు న్యాయవృత్తి గౌరవానికి భంగం కలిగిస్తాయని పేర్కొన్నారు. ఘటనపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి, బాధ్యులైన ముగ్గురు కానిస్టేబుళ్లపై తగిన చర్యలు తీసుకోవాలని డీసీపీ రామ్‌రెడ్డిని కోరినట్లు తెలిపారు. ఈ ఘటనకు నిరసనగా విధులు బహిష్కరించినట్లు పెద్దపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల మల్లేశం, కార్యదర్శి రాచూరి శ్రీకాంత్ తెలిపారు. న్యాయవాదుల పట్ల ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసు ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి న్యాయవాదులు పలువురు పాల్గొన్నారు

దేశరాజుపల్లి లో భారీ కొండచిలువ ప్రత్యక్షం

ఉలిక్కిపడ్డ గ్రామస్తులు...

రామడుగు, అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి) రాత్రి సమయంలో ఇంట్లోకి భారీ కొండచిలువ ప్రత్యక్షమై నానా హంగామా చేయడంతో ఒక్కసారిగా గ్రామస్తులు ఉలిక్కిపడ్డారు. వివరాల్లోకి వెళితే రామడుగు మండలంలోని దేశరాజు పల్లి గ్రామంలోనీ ఆకుల ఆనందం అనే వ్యక్తి ఇంట్లో బుధవారం అర్ధరాత్రి సమయంలో ఓ భారీ 5 మీటర్ల పొడవు కొండచిలువ ఒక్కసారిగా ప్రత్యక్షమైంది. దీంతో కుటుంబ సభ్యులందరూ కంగు తిన్నారు. నానా హంగామా చేయడంతో చివరికి కుటుంబ సభ్యులు గ్రామస్తులు హతం చేశారు. దీంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు

చెట్టును ఢీకొన్న కారు..

ఒకరి తలకు తీవ్ర గాయాలు.

రామడుగు, అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి) ఎదురుగా అతివేగంతో వస్తున్న ఆర్టీసీ బస్సు ను తప్పించబోయి కారు చెట్టును ఢీ కొట్టి తీవ్ర గాయాలు అయిన ఘటన రామడుగు మండలంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గంగాధర నుండి కరీంనగర్ వైపు వస్తున్న ఓ కారు దేశరాజు పల్లి స్టేజి దాటి కోళ్ల ఫారం వద్దకు వచ్చేసరికి ఎదురుగా కరీంనగర్ నుండి జగిత్యాల వైపు వస్తున్న ఆర్టీసీ బస్సును తప్పించబోయిన కారు రోడ్డు పక్కకు దిగడంతో కారు కంట్రోల్ తప్పి చెట్టును వేగంతో ఢీ కొట్టింది. దీంతో కారు కుడి పక్కన నుజ్జునుజ్జయింది. కారులో ప్రయాణం చేస్తున్న వ్యక్తికి తలకు తీవ్ర గాయాలు అయినట్టు తెలిసింది. కారులో ఎయిర్ బెలూన్లు ఓపెన్ కావడంతో ప్రాణాపాయం తప్పి తలకు తీవ్ర గాయాలైనట్లు తెలిసింది. గాయాల పాలైన వ్యక్తి పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ కు చెందిన వ్యక్తిగా స్థానికులు గుర్తించారు. ఇట్టి ప్రమాదం జరగడంతో స్థానికులు ప్రధాన రహదారి వెడల్పు పనులను వెంటనే ప్రారంభించాలని పలువురు కోరుతున్నారు.

స్వామీజీ పర్యటనను విజయవంతం చేద్దాం

- కాంగ్రెస్ శ్రేణులకు తొట్ల తిరుపతి యాదవ్ పిలుపు

రామగిరి, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి) : మంథని నియోజకవర్గానికి నవంబర్ 1న విచ్చేయనున్న అవధూత దత్త పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ పర్యటనను విజయవంతం చేయాలని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రామగిరి మండలం బేగంపేట ఎక్స్‌రోడ్డులోని బ్లాక్ కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో స్వామీజీ పర్యటన ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించారు. మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు ప్రత్యేక ఆహ్వానం మేరకు స్వామీజీ నియోజకవర్గానికి వస్తున్నారని తిరుపతి యాదవ్ తెలిపారు. ఆదివారం ఉదయం 9 గంటలకు ధన్వాడలో, మధ్యాహ్నం 2 గంటలకు మంథనిలోని శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయాలను సందర్శించి భక్తులకు అనుగ్రహాభాషణం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. మంథని నియోజకవర్గంలో అభివృద్ధి, ప్రజా సంక్షేమంతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తున్నామని తెలిపారు. మంత్రి శ్రీధర్‌బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీనుబాబు నాయకత్వంలో కాంగ్రెస్ శ్రేణులు ప్రజలకు మరింత చేరువ కావాలని, స్వామీజీ పర్యటనకు అవసరమైన ప్రచారాన్ని విస్తృతంగా చేపట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఎల్లె రామ్మూర్తి, కార్యదర్శి రొడ్డ బాపన్న పటేల్, మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, మండల కాంగ్రెస్ విభాగాల అధ్యక్షులు, గ్రామాల సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ శాఖల అధ్యక్షులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాసేవలో నిజాయితీ, పారదర్శకత ప్రతి ఉద్యోగి బాధ్యత

అవినీతి రహిత పాలనకు సమష్టి కృషి అవసరం

జగిత్యాల, అక్టోబర్ 29, (ప్రజాజ్యోతి.

విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను పురస్కరించుకొని గురువారం జగిత్యాల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో అవగాహన సమావేశం, సమగ్రత ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్. ప్రసూనాంబ, అవినీతి నిరోధక శాఖ డీఎస్పీ మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజాసేవలో నిజాయితీ, పారదర్శకత, జవాబుదారీతనం అత్యంత ముఖ్యమైనవని అధికారులు పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వివిధ అవసరాల కోసం వచ్చే ప్రజలకు నిబంధనల ప్రకారం సకాలంలో సేవలు అందించాలని, విధుల నిర్వహణలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా ప్రతి అధికారి, ఉద్యోగి బాధ్యతాయుతంగా పనిచేయాలని స్పష్టం చేశారు. అవినీతి నివారణ అనేది ఒక్క శాఖ బాధ్యత మాత్రమే కాదని, అధికారులు, ఉద్యోగులు, ప్రజల సమష్టి భాగస్వామ్యంతోనే అవినీతి రహిత సమాజాన్ని నిర్మించగలమని వివరించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శక విధానాలను పాటించడం, ప్రజలకు అవసరమైన సమాచారాన్ని స్పష్టంగా అందించడం, దరఖాస్తులను అనవసరంగా పెండింగ్‌లో ఉంచకుండా సకాలంలో పరిష్కరించడం ద్వారా మెరుగైన పాలన అందించవచ్చని పేర్కొన్నారు. అవినీతి నిరోధక శాఖ డీఎస్పీ మహేందర్ రెడ్డి, సీఐ ప్రేమ్ అవినీతి నివారణ, ఉద్యోగుల నైతిక బాధ్యతలు, విధుల నిర్వహణలో పాటించాల్సిన విలువలపై అవగాహన కల్పించారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా చట్టానికి లోబడి విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు అందించే క్రమంలో నైతిక విలువలకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. అనంతరం అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సమగ్రత ప్రతిజ్ఞ చేశారు. విధులను నిజాయితీతో నిర్వహిస్తూ, అవినీతిని నిరోధించేందుకు తమవంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

కేజీబీవీలో పోక్సో చట్టంపై న్యాయ అవగాహన సదస్సు

విద్యార్థినులకు చట్టపరమైన హక్కులపై అవగాహన కల్పించిన డీఎల్ఎస్ఏ కార్యదర్శి సరిత మట్టా.

జగిత్యాల, అక్టోబర్ 29, (ప్రజాజ్యోతి.

జగిత్యాల పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో గురువారం పోక్సో చట్టం, 2012పై విద్యార్థినులకు న్యాయ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డీఎల్ఎస్ఏ) కార్యదర్శి శ్రీమతి సరిత మట్టా ఈ కార్యక్రమంలో పాల్గొని, పోక్సో చట్టంపై రూపొందించిన అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, 18 సంవత్సరాల లోపు పిల్లలను లైంగిక వేధింపులు, లైంగిక దాడులు, లైంగిక దోపిడీ నుంచి రక్షించేందుకు పోక్సో చట్టాన్ని రూపొందించినట్లు వివరించారు. పిల్లలపై జరిగే లైంగిక నేరాలకు సంబంధించి ఈ చట్టంలో కఠినమైన నిబంధనలు ఉన్నాయని తెలిపారు. విద్యార్థినులు తమ శరీరంపై తమకు హక్కు ఉందనే విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు. ఎవరైనా అనుచితంగా తాకినా, అసభ్యంగా ప్రవర్తించినా, లైంగిక ఉద్దేశంతో బెదిరించినా లేదా ఆన్‌లైన్‌లో అసభ్యకరమైన సందేశాలు పంపినా నిర్లక్ష్యం చేయకూడదన్నారు. అలాంటి ఘటనలు ఎదురైనప్పుడు భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. బాలలపై లైంగిక నేరాలకు సంబంధించిన సమాచారం అందినప్పుడు చట్ట ప్రకారం సంబంధిత అధికారులకు నివేదించడం ముఖ్యమని పేర్కొన్నారు. బాధిత పిల్లల గోప్యతను కాపాడటంతో పాటు, వారికి గౌరవప్రదమైన, సురక్షితమైన వాతావరణాన్ని కల్పించాలని తెలిపారు. పిల్లల భద్రత కుటుంబం, పాఠశాల, సమాజం అందరి బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థినులకు తమ చట్టపరమైన హక్కులు, లైంగిక వేధింపులను గుర్తించడం, వాటిని ధైర్యంగా నివేదించడం, సురక్షిత వాతావరణంలో విద్యను కొనసాగించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి (డీసీపీఓ) సురేష్, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగ పిల్లల్లని గుర్తించటానికి ప్రాశస్ట్ ఒక మంచి ఆయుధం

మొండయ్య డైట్ ప్రిన్సిపాల్

తిమ్మాపూర్ అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి):

ప్రాశస్ట్ అప్ అనేది దివంగపిల్లల్ని గుర్తించటానికి ఒక మంచి డిజిటల్ ఆయుధం ఈ యజ్ఞం లో మనమంత పాలు పంచుకోవటం అనేది ఎంతోఅదృష్టం పుణ్యంకలుగుతుందని అన్నారు. జిల్లా స్థాయిలో ప్రాశస్ట్ స్క్రీనింగ్ పార్ట్ -I పైన డైట్ ఎల్ ఎం డి కాలనీ లో శిక్షణ కార్యక్రమనాన్ని జిల్లాలోని అన్ని మండల నుండి స్పెషల్ ఎడ్యుకేటర్స్ ఐఇఆర్‌పి టెక్నికల్ పర్సన్ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరైనా శ్రీరామ్ మొండయ్య డైట్ ప్రిన్సిపాల్ హాజరు అయ్యి అన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కోర్డినేటర్ దాసి శ్రీనివాస్ హాజరు అయ్యి ఈ ప్రక్రియ తొందరగా పూర్తి చేయాలనీ కోరారు. శ్రీనివాస్ రెడ్డి లాకన్ బాబు అన్ని మండల స్పెషల్ ఎడ్యుకేటర్స్, ఐఇఆర్‌పి లు టెక్నికల్ పర్సన్ హాజరు అయ్యారు.

ప్రధాన రహదారి నిర్మాణం కోసం వినతి పత్రం అందజేత

తిమ్మాపూర్ అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి):

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మనగర్ గ్రామం ప్రధాన రహదారి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. మహాత్మనగర్‌లోని అంబేద్కర్ భవన్ నుండి గాంధీ విగ్రహం వరకు ఉన్న ప్రధాన రహదారి పూర్తిగా పాడైపోవడంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, ఆ రహదారి స్థానంలో నూతన సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుతూ గురువారం మానకొండూర్ శాసనసభ్యులకు వినతి పత్రం అందజేయడం జరిగింది. ప్రజల సౌకర్యార్థం నూతన సీసీ రోడ్డు నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పంటల వైవిధ్యంతోనే రైతులకు భరోసా!

శానబండలో ఖేత్ బచావో అభియాన్.

ఎండపల్లి, అక్టోబర్ 29, (ప్రజా జ్యోతి

రైతులు సేంద్రియ వ్యవసాయం, భూసార పరిరక్షణ, పంటల వైవిధ్యీకరణపై అవగాహన పెంచుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. గురువారం ఎండపల్లి మండలం శానబండలో ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలున్నందున, వాతావరణానికి అనుగుణంగా ఆరుతడి పంటలు సాగు చేయాలని అధికారులు సూచించారు. మట్టి పరీక్షలు చేయించుకొని, రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించాలని తెలిపారు. కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఏటీఎంఏ డిప్యూటీ ప్రాజెక్టు డైరెక్టర్ సుధాకర్, మండల వ్యవసాయ అధికారి కమల్ల మహేష్, వ్యవసాయ విస్తరణ అధికారి బి.సందీప్, సర్పంచి గాధం భాస్కర్, రైతులు పాల్గొన్నారు.

దివ్యాంగ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు

ఈ నెల 31న జగిత్యాలలో ఇంటర్వ్యూలు

జిల్లా ఉపాధి కల్పనాధికారి సత్యమ్మ వెల్లడి

జగిత్యాల, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి):

జగిత్యాల జిల్లాలోని నిరుద్యోగ దివ్యాంగ యువతీ యువకులకు నైపుణ్య శిక్షణ అందించడంతో పాటు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 31న ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి బి. సత్యమ్మ తెలిపారు. జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆదేశాల మేరకు జిల్లా ఉపాధి కల్పన శాఖ, జిల్లా సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో యూత్4జాబ్స్ ఫౌండేషన్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 40 శాతం వైకల్యం ఉండి, పదో తరగతి లేదా అంతకంటే ఎక్కువ విద్యార్హత కలిగిన 18 నుండి 35 ఏళ్ల వయస్సు గలవారు అర్హులని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు హైదరాబాద్‌లో ఉచిత భోజన, వసతి సౌకర్యాలతో శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పిస్తారని వివరించారు. అర్హులైన అభ్యర్థులు శనివారం ఉదయం 10:30 గంటలకు ఆధార్, సదరం, పాన్, ఓటర్ ఐడీ, విద్యా అర్హతల పత్రాలు, ఫొటోలతో ఇంటర్వ్యూలకు హాజరుకావాలని సూచించారు. నిరుద్యోగ దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

కొడిమ్యాల,(ప్రజాజ్యోతి):

మండలంలోని గౌరాపూర్ గ్రామంలో నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించినట్లు సర్పంచ్ బంద శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. లో వోల్టేజీ సమస్యతో గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని విద్యుత్తు అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పూడూరు పీఏసీఎస్ ఛైర్మన్ బంద రవీందర్‌రెడ్డి, వార్డు సభ్యుడు చిరంజీవి, కాసాని రవి, శేఖర్, కొమురయ్య, సురేష్, విద్యుత్తు శాఖ ఏడీఈ మహేందర్, ఏఈ నరేష్, లైన్‌మెన్ సతీష్, జేఎల్ఎం వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యానికి పెద్దపీట.. అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం

ప్రజలు, ప్రజాప్రతినిధుల సహకారంతోనే పరిశుభ్రమైన పట్టణం

ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

జగిత్యాల, అక్టోబర్ 29, ప్రజాజ్యోతి. జగిత్యాల పట్టణంలో పారిశుధ్య నిర్వహణను మెరుగుపరిచి, చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. గురువారం మున్సిపల్ చైర్పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. తడి, పొడి చెత్తను వేరు చేయడం, ఆధునిక యంత్రాలతో వ్యర్థాల నిర్వహణ, ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా పట్టణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని సూచించారు. ధరూర్ క్యాంప్లో ఇంటర్మీడియట్ కలెక్షన్ పాయింట్ ఏర్పాటుతో చెత్త నిర్వహణను క్రమబద్ధీకరించనున్నట్లు తెలిపారు. సమావేశంలో ఫెన్సింగ్, వాకింగ్ ట్రాక్‌లు, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి పైప్‌లైన్లు, వీధి దీపాలు, పార్కుల అభివృద్ధి, స్వచ్ఛ ఆటోల మరమ్మతులు తదితర పనులకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు, సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని చైర్పర్సన్ తెలిపారు. అనారోగ్యంతో కోమాలో ఉన్న రెండో వార్డు అధికారికి వైద్య సహాయం అందించేందుకు కౌన్సిలర్లు తమ ఒక నెల గౌరవ వేతనాన్ని ఇవ్వడానికి అంగీకరించారు. ఈ సమావేశంలో వైస్ చైర్పర్సన్ జీనత్ పర్వీన్ మునీరుద్దీన్, కమిషనర్ కె. సత్యప్రణవ్, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్ ప్రమాద మృతుడి కుటుంబానికి రూ.5 లక్షలు సాయం

మృతుడి భార్యకు పరిహారం చెక్కు అందజేత

ఎండపల్లి, అక్టోబరు 29:ప్రజా జ్యోతి విద్యుత్ షాక్‌తో మృతి చెందిన మండలంలోని మారేడుపల్లి గ్రామానికి చెందిన లింగాల చిన్నయ్య కుటుంబానికి విద్యుత్ శాఖ తరపున రూ.5 లక్షల పరిహారం అందజేశారు. గతేడాది సెప్టెంబరు 2న పొలం వద్ద విద్యుత్ షాక్‌కు గురై లింగాల చిన్నయ్య మృతి చెందాడు. దీంతో ఆ కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయింది. ఈ నేపథ్యంలో గురువారం బసంత్‌నగర్ విద్యుత్ శాఖ సహాయ ఇంజినీరు మానాల ప్రసాద్, మారేడుపల్లి గ్రామ సర్పంచి బాలసాని శారద మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో మృతుడి భార్య లింగాల సుశీలకు రూ.5 లక్షల పరిహారం చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచి బాలసాని శారద మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం, విద్యుత్ శాఖ అందించిన పరిహారం బాధిత కుటుంబానికి కొంతమేర ఆర్థిక భరోసా కల్పిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ లైన్ ఇన్స్పెక్టర్ నర్సింగం, లైన్‌మెన్ శ్రీనివాస్, జూనియర్ లైన్‌మెన్ నాగరాజు, మృతుడి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని రద్దు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

జగిత్యాల, అక్టోబర్ 29, ప్రజాజ్యోతి. మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ హామీ ఇచ్చారు. తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జగిత్యాల జిల్లా సభ్యులు ఎమ్మెల్యేను కలిసి తమ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకంలో అమలు చేయనున్న సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని రద్దు చేయాలని యూనియన్ సభ్యులు కోరారు. ప్రభుత్వం ఇటీవల ప్రారంభించిన అల్పాహార పథకాన్ని కూడా మధ్యాహ్న భోజన పథకం వంట కార్మికులతోనే నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. అల్పాహార పథకానికి సంబంధించిన విధివిధానాలను వెంటనే ప్రకటించాలని, వంట కార్మికులకు అవసరమైన గ్యాస్‌తో పాటు వంట సరుకులను ప్రభుత్వమే పూర్తిస్థాయిలో సరఫరా చేయాలని కోరారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ సానుకూలంగా విన్నారు. వారి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

నాయి బ్రాహ్మణ జనశక్తి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా రసమల్ల సంజీవ్

గొల్లపల్లి అక్టోబర్ 29 ప్రజాజ్యోతి నాయి బ్రాహ్మణ జనశక్తి సేవా సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం వెంగలాపూర్ గ్రామానికి చెందిన రాసమల్ల సంజీవ్ నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం రాష్ట్ర అధ్యక్షులు పసుపుకుంట్ల వికాస్ నాయీ, కార్యనిర్వాహక అధ్యక్షుడు సికినమెట్ల శివప్రసాద్,ప్రధాన కార్యదర్శి సురేంపల్లి గణేష్ లు సంజీవ్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంఘాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు, సమాజ అభివృద్ధికి దోహదపడేలా సంఘ కార్యక్రమాలను విస్తరించేందుకు కృషి చేయాలని నాయకులు సూచించారు. రాష్ట్ర సహాయ కార్యదర్శిగా నియమితులైన సంజీవ్‌కు నాయి బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు ఎనగందుల తిరుపతి శుభాకాంక్షలు తెలిపారు సంజీవ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర సహాయ కార్యదర్శిగా అవకాశం కల్పించిన సంఘ నాయకులకు, సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘ సభ్యులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, సంఘ బలోపేతానికి, సమాజ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు పాల్గొన్నారు

ఎస్ఆర్ఎస్పి కాలువలోకి మురుగునీరు

చర్యలు తీసుకోవాలని గ్రామ యువకుల వినతి.

ఎండపల్లి, అక్టోబర్ 29, ప్రజా జ్యోతి మండలంలోని రాజారాంపలి గ్రామ పరిధిలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు (ఎస్ఆర్ఎస్పీ) డి83/బి సాగునీటి కాలువలోకి మురుగుదొడ్ల మురుగునీరు చేరుతుండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మురుగునీరు కాలువలో కలవకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామ యువకులు పంచాయతీ కార్యదర్శి దాసరి మల్లేశంకు వినతిపత్రం అందజేశారు.కాలువలోకి మురుగునీరు వదులుతున్న వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు. మురుగునీటి కారణంగా దుర్గంధం వ్యాపిస్తోందని తెలిపారు. సమస్యను పరిష్కరించాలని వారు కోరారు. దీనిపై స్పందించిన సర్పంచ్ సంఘ రమేష్ సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భూపతి తిరుపతి, బొంగాని రాజేశం, బొంగాని సురేష్, భూసారపు అంజి, బైరి రామచంద్రం, దేవి నరేష్, శ్రీకాంత్, కార్తీక్, సంఘ నరేష్, తోట్ల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

పాత గొడవతో బీహార్ యువకుడిపై కత్తితో దాడి

ఆర్టీసీ బస్ డిపో వద్ద ఘటన.. కేసు నమోదు

మెట్‌పల్లి, అక్టోబర్ 29,ప్రజా జ్యోతి: పాత గొడవను మనసులో పెట్టుకొని ఓ యువకుడిపై కత్తితో దాడి చేసిన ఘటన మెట్‌పల్లి పట్టణంలోని ఆర్టీసీ బస్ డిపో సమీపంలో చోటుచేసుకుంది. ఈ ఘటనలో బీహార్‌కు చెందిన హిట్లర్ కుమార్ (20) ఎడమ చేతికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బీహార్ రాష్ట్రానికి చెందిన హిట్లర్ కుమార్ మూడు నెలల క్రితం కూలి పని చేసేందుకు మెట్‌పల్లికి వచ్చాడు. ఈ నెల 20న దసరా సందర్భంగా పని విషయమై హిట్లర్ కుమార్‌కు అదే రాష్ట్రానికి చెందిన రాహుల్ చౌదరి, బబ్లు చౌదరి, సందీప్ చౌదరి, పునీత్ చౌదరి తదితరులతో వాగ్వాదం జరిగి గొడవకు దారితీసింది. ఈ క్రమంలో పాత గొడవను మనసులో పెట్టుకున్న వారు ఈ నెల 28న రాత్రి 8 గంటల సమయంలో మెట్‌పల్లిలోని ఆర్టీసీ బస్ డిపో సమీపంలో హిట్లర్ కుమార్‌పై కత్తితో దాడి చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ దాడిలో అతని ఎడమ చేతికి తీవ్ర రక్తగాయమైంది. బాధితుడు గట్టిగా కేకలు వేయడంతో నిందితులు అక్కడి నుంచి పారిపోయినట్లు సమాచారం. వెంటనే బాధితుడి తండ్రి సుధీర్ మండల్ అతడిని చికిత్స నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స అనంతరం హిట్లర్ కుమార్ మెట్‌పల్లి పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు మెట్‌పల్లి ఎస్ఐ పి. కిరణ్ కుమార్ తెలిపారు.

జర్నలిస్టుల సంక్షేమానికి సహకరిస్తాం: ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

మల్లాపూర్, అక్టోబర్ 29, ప్రజాజ్యోతి మండల నూతన ఐజేయూ ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులను ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి, వారి సేవలను అభినందించారు. జర్నలిస్టుల సంక్షేమానికి ఎల్లప్పుడూ తన వంతు సహకారం అందిస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలవడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆయన వెంట మల్లాపూర్ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్, ముద్దం శరత్ గౌడ్, సందిరెడ్డి శ్రీనివాస్, బండి లింగాస్వామి గౌడ్, పెదిరెడ్డి లక్ష్మణ్, మ్యకాల సతీష్ పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.